ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74603
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

Regd. A-309.

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 15-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

కాగితంలో 25 అంగు వరకు కాలం అంగు	18 4-00
కంప్యూటర్ 100 అంగు 12 నెలలకు	„ 3-00
కంపెనీలు పెండర్లు, కోర వోటనులు	„ 6-00
కంపెనీ అధ్యక్షవద్యాపాలు	„ 4-00

110772

సంపుటి 4 : సంచిక 41 * సికిందరాబాద్ 12-11-1963 మంగళవారం * 6 పేజీలు: 7 నయా పైసలు

రాష్ట్రప్రభుత్వ పారిశ్రామిక విధానంపట్ల తీవ్ర అసంతృప్తి

రాజమండ్రి పేపరుమిల్లు ప్రైవేటు రంగానికి బదిలీచేయడం సమంజసంకాదని పలువురుసభ్యుల విమర్శ

గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీలో చర్చ ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11

గవర్నర్ ప్రసంగంపై నేడు అసెంబ్లీలో ప్రారంభమైన చర్చలో, రాష్ట్రప్రభుత్వ పారిశ్రామిక విధానం, ముఖ్యంగా ఆంధ్రా పేపరుమిల్లు, ఇతర పారిశ్రామిక సంస్థలలోని ప్రభుత్వ వాటాల అమ్మకం ప్రతిపాదన ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది.

చర్చ ప్రారంభించిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ యల్. లక్ష్మణదాసు పేపరుమిల్లు అమ్మకం ప్రతిపాదనను పూర్తిగా సమర్థించగా, మరొక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. భానుదేవరావు వ్యతిరేకిస్తూ, శాసు ప్రభోదిస్తున్న సోషలిస్టు సమాజ లక్ష్య సాధనలో కాంగ్రెస్ వాదుల చిత్తశుద్ధి గురించి ప్రజలలో అనుమానం ఏర్పడగలదేమో పరిశీలించాలని కోరారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చల పల్లి సుందరయ్య గంటసేపు ప్రసంగించారు. అయితే ఈ అంశంపై ఆయన స్పష్టమైన అభిప్రాయం ప్రకటించకుండా ఇది ప్రభుత్వం నిర్ణయించుకోవలసిన విషయమని అన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. డి. నాయుడు మాట్లాడుతూ, తమ పార్టీ సిద్ధాంతాల ప్రభావాన్ని గుర్తించినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

వ్యవసాయరంగం అభివృద్ధికి తీవ్రకృషి అవసరం

శ్రీ లక్ష్మణదాసు చర్చ ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన్ని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రమైనందున, వ్యవసాయ రంగం అభివృద్ధికి తీవ్ర కృషి అవసరమని చెబుతూ, పంటలభీమా పథకం ప్రవేశపెట్టడానికి సత్వర చర్యలు గైకొనగలరని ఆశాభావం ప్రకటించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను కేంద్రం స్వీకరించాలని ముఖ్యమంత్రి వెలిబుచ్చిన అభిప్రాయముతో శ్రీ లక్ష్మణదాసు ఏకీభవించారు.

(మిగతా 8వ పేజీలో)

కాంగ్రెస్ ప్రభుత్వమౌలిక విధానానికే విరుద్ధం

కౌన్సిల్‌లో విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11

రాజమండ్రి పేపరు మిల్లును ప్రయివేటురంగానికి అప్పగించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను శాసన మండలిలో ప్రతిపక్ష సభ్యులు నేడు విమర్శించారు.

ఈ నిర్ణయం, కాంగ్రెస్ ప్రభుత్వ మౌలిక విధానాలకే విరుద్ధమైనదని ప్రతిపక్ష ఉప నాయకుడు శ్రీ బి నరశింహన్ అన్నారు.

ఇదివరలో కూడా ప్రభుత్వం కొన్ని పరిశ్రమలను ప్రైవేటురంగానికిఅప్పగించినదనీ, ఈ పద్ధతికి స్వస్తి చెప్పాలని శ్రీ నరశింహన్ కోరారు.

గవర్నర్ ప్రసంగంపై చర్చ ప్రారంభిస్తూ శ్రీ నరశింహన్ పై విధంగా అన్నారు.

గవర్నర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న తీర్మానాన్ని శ్రీ యం. ఆనందం ప్రతిపాదించారు. శ్రీ అబూ యూసుఫ్ తీర్మానాన్ని బలపరచారు

రాజమండ్రి పేపరు మిల్లును ప్రైవేటు రంగానికి అప్పగించాలన్న ప్రతిపాదనను శ్రీ నరశింహన్ వ్యతిరేకిస్తూ, శ్రీపూర్ ఎ.ఐ.సి.సి. సమావేశంలో శ్రీ గుల్జారీలాల్ నందా చేసిన ప్రకటనను సభ్యుడు ఈ సందర్భంలో ఉదహరించారు.

గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించిన ప్రభుత్వ పారిశ్రామిక విధానం నేటి పరిస్థితులకు అనుగుణంగా లేదని అన్నారు.

అసమర్థతవల్లనే మిల్లుకు నష్టాలు

పేపరు మిల్లులో నష్టాలు వచ్చిఉంటే నిర్వహణలో లోపాలు, అసమర్థతే అందుకు కారణమనీ, ఈ లోపాలు సరిదిద్దితే, ఇతరమిల్లులవలెనే ఈ మిల్లుకూడా లాభాలు ఆర్జించేవిధంగా చేయవచ్చునని చెప్పారు. మిల్లులో సాధ్యమైనకాగితం తయారౌతున్నదనీ, దానికి మంచి గిరాకీ కూడాఉన్నదని ఆయన పేర్కొన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యం

ధరల పెరుగుదలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైనదని శ్రీ నరశింహన్ విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల విధానం పేద మధ్య తరగతి ప్రజలపై భారాభారం వేసిందని ఆయన అన్నారు.

సాగుచేయదగిన బంజరు భూములను రాజకీయ బాధితులకోసం ప్రత్యేకించినందువల్ల అరికోత్పత్తి కృషికి అవరోధం ఏర్పడుతున్నదని ఆయన అన్నారు.

గ్రామ పంచాయతీల నుండి నిచిపాలయం, రెవిన్యూబోర్డు స్థాయి లంచగొండితనం విశృంఖలంగా వ్యాపించిఉన్నదని అన్నారు.

విద్యారంగం పద్ధులలో కోతను ఉపసంహరించాలి

గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని శ్రీ యం. ఆనందం ప్రతిపాదిస్తూ, రాజమండ్రి పేపరుమిల్లు లాభపాటిగా లేనందున, ప్రైవేటురంగానికి అప్పగించాలన్న ప్రతిపాదనను సమర్థించారు.

అత్యవసరపరిస్థితి కారణంగా విద్యాశాఖ పద్దులలో కోతలను ఉపసంహరించాలని శ్రీ ఆనందం కోరారు.

ఉపాధ్యాయుల వేతనాలను హెచ్చించాలనీ, లేని పక్షంలో విద్యాప్రమాణాలు దిగజారి పోగలవని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణ జరిపిన తొలి రోజులలో ప్రశంసనీయమైన పాత్ర నిర్వ

(మిగతా 8వ పేజీలో)

అల్లూరికి కౌన్సిల్ శ్రద్ధాంజలి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11

కౌన్సిల్ సభ్యులు అల్లూరి సత్యనారాయణరాజు, వి. సుబ్బరాజు మృతి పట్ల సభలో నేడు సంతాపం ప్రకటించారు.

నిరవట్ల గౌరవసూచకంగా సభ్యులందరు రెండునిమిషాలు నిలబడి, మౌనం పాటించారు.

అల్లూరి మృతిపట్ల సంతాపం ప్రకటిస్తున్న తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సభలో ప్రతిపాదిస్తూ, దేశానికి అల్లూరి సేవలను ప్రస్తుతించారు. సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నతస్థానాలను అలంకరించారని అల్లూరికి ముఖ్యమంత్రి తోడేళ్లు అర్పించారు అల్లూరి మృతి రాష్ట్రానికి తీరని నష్టమని అన్నారు.

శ్రీయుతులు బి. నరశింహన్ (కమ్యూనిస్టు), చీకటి వరకురామా నాయుడు (స్వతంత్రపార్టీ), గొట్టిపాటి బ్రహ్మయ్య, వీరభద్రరావు, సుబ్బరాజు, శ్రీమతి లక్ష్మీకాయమ్మ ప్రభృతులు అల్లూరికి తోడేళ్లు అర్పిస్తూ ముఖ్యమంత్రి వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవించారు.

చైర్మన్ శ్రీ మాడపాటి హనుమంతరావు కూడా అల్లూరికి, సుబ్బరాజుకు తోడేళ్లు అర్పించారు.

బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ నాయకుడుగా హ్యూమ్ ఎన్నిక

లండన్, నవంబర్ 11 (ఎ.యఫ్.పి.)

బ్రిటన్ నూతన ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ కన్సర్వేటివ్ పార్టీ నాయకుడుగా నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

పార్లమెంటులోని పార్టీ సభ్యులు రాబోవు ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు పార్టీ ప్రాంతీయ శాఖల నాయకులు ఈ ఎన్నికలలో వోటు చేసారు.

ఓడ మునిగి 12 మంది మృతి

టోక్యో, నవంబర్ 11

నేటిరాత్రి ఒక జపాన్ వరకు రవాణా ఓడపసిఫిక్ సముద్రంలో మునిగిపోవ్నెండు మంది నిర్బంధి మరణించినట్టు అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

జపాన్‌లో మరో రైలు ప్రమాదం

టోక్యో, నవంబర్ 11

పశ్చిమ జపాన్‌లో నేడు మరొక రైలు ప్రమాదం జరిగింది. యామాగూచీవద్ద ఒక ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్, స్టేషన్‌లో నిలిచిఉన్న ప్యాసింజర్ ట్రెయిన్‌తో ఢీకొనగా ఇద్దరు గాయపడ్డారు.

హంగరీ వాణిజ్య మంత్రి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, నవంబర్ 11

హంగరీ వాణిజ్య మంత్రి శ్రీ జెనో నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

ఇండియా హంగరీల మధ్య దీర్ఘకాల వాణిజ్య ఒప్పందంపై ఆయన ఢిల్లీలో తుది చర్చలు జరుపుతారు.

త్వరలోనే కుజ శుక్ర గ్రహాలకు మానవుని యాత్ర

సోవియెట్ శాస్త్రజ్ఞులు అంతరిక్ష నౌకను నిర్మిస్తున్నట్టు నికొలియెవ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 11

సమృద్ధిగా ఆహారంతో సహా రోదసీ యాత్రికులకు కుజ, శుక్ర గ్రహాలకు తీసుకునివెళ్ళగల ఒక అంతరిక్ష నౌకను నిర్మించడానికి సోవియెట్ విజ్ఞానశాస్త్రవేత్తలు ప్రస్తుతం కృషిచేస్తూఉన్నారని శ్రీ ఆండ్రినికొలియేవ్ నేటి ఉదయం ఇక్కడ ఒక సన్మాన సభలో మాట్లాడుతూ తెలిపారు.

ఈ అంతరిక్ష నౌకను త్వరలోనే ప్రయోగించడం జరుగుతుందనికూడా ఆయన అన్నారు.

సోవియెట్ రోదసీయాత్రికుల్ని పంపడానికి పదమూడు శాస్త్రవైజ్ఞానిక సంస్థలు ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ శ్రీ నికొలియేవ్ పై విషయాన్ని తెలియచేసారు. ఈ పథకం పూర్తికావడానికి 8 సంవత్సరాలకాలం పడుతుందని, ఆ తరువాత పదునెలల కాలంలో ఈ నౌక గ్రహంలో యానంచేసి తిరిగి పదునెలలకు భూమికి చేరుకోగలదని- నికొలియేవ్ వివరించారు.

కుజ శుక్రగ్రహాల పరిస్థితుల పరిశీలించడానికి అంతరిక్ష యాత్రికులు ఒకసంవత్సరం పాటు ఆ గ్రహాలలో నివాసం చేయవలసి ఉంటుందనకూడా ఆయన వివరించారు. భూమికి అత్యంత సమీపంలో ఉన్న గ్రహాలు ఈ రెండేనని ఆయన అన్నారు రోదసీ పరిశోధనలో భారత శాస్త్రజ్ఞుల కృషిని ఆయనఅభినందించారు ఇండియా, సోవియెట్ అంతరిక్షయాత్రికులు కలిసి, రోదసీయాత్ర చేయగల శుభదినం కోసం ఎదురుచూస్తున్నానని ఆయన అన్నారు.

చైనామీదుగా టోక్యోకు పాక్ విమానయానానికి జపాన్ నిరాకరణ

కరాచీ, నవంబర్ 11 (రాయిటర్)

కమ్యూనిస్టు చైనా మీదుగా వచ్చే పాక్ రవాణా విమానాలకు రాజకీయ ఇబ్బందుల కారణంగా టోక్యోలో అగడానికి అనుమతించ జాలమని జపాన్ తెలియచేసింది.

కాంటస్, పాన్‌పైల మీదుగాటోక్యోకు పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ విమానాలు ప్రయాణంచేసే విషయంపై జరిగినచర్చలు విఫలమైనట్టు నేడు వెలువడిన సంయుక్తాధికార ప్రకటన తెలుపుతున్నది.

రేపే కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 11

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఈనెల 13న ఢిల్లీలో సమావేశం కాగలదు. పంజాబ్ కాంగ్రెస్ వాదుల రాజీనామా సమస్య, యు.పి. వ్యవహారాలు, తదితర విషయాలను పార్లమెంటరీబోర్డు చర్చిస్తుంది.

సికిందరాబాద్ డి. సి. సి. ఆధ్వర్యాన మహబూబ్ కాలేజి హైస్కూలు ఆవరణలో జరిగిన బహిరంగ సభలో శ్రీ వి.కె. కృష్ణమీనన్ ప్రసంగించినప్పటి దృశ్యం. సభకు శ్రీ బి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు,

వచ్చే ఏడాదిలో చక్కెర, బియ్యం పరిస్థితి మెరుగుకాగల సూచన

ఢిల్లీ అధికారవర్గాల ఆశాభావం

న్యూఢిల్లీ, నవంబర్ 11

వచ్చేఏడాదిలో, బియ్యం, చక్కెర, సరఫరాపరిస్థితి ధరలపరిస్థితి ఇప్పటికంటె మెరుగుపడవచ్చునని అధికార వర్గాలవారు నేడు ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

ఈ ఏడాదిలో బియ్యం సరఫరాపరిస్థితి కొన్నిప్రాంతాలలో ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో చాలా గడ్డుగా పరిణమించింది.

బియ్యం సరఫరా పరిస్థితి కొన్ని ప్రాంతాలలో మాత్రమే గడ్డుగాఉంటే మొత్తందేశంమీద చక్కెరకొరతమాత్రం తీవ్రరూపం ధరించింది.

ఇప్పుడు, వివిధరాష్ట్రాలనుండి అందుతున్న సమాచారాన్నిబట్టి, వచ్చే పరిపాట పరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉండవచ్చునని తెలుస్తున్నది. ఒరిస్సాలో పంటల పరిస్థితి బాగా ఉన్నదని, ఒరిస్సా నుండి పశ్చిమబెంగాల్‌కు కూడా బియ్యం సరఫరా ప్రారంభమైందని తెలుస్తున్నది

చక్కెరకు వినియోగధర నిర్ణయం

చక్కెరకు వినియోగధర నిర్ణయించడానికి ప్రభుత్వం యత్నిస్తున్నది, చక్కెర కొత్తధరకూడా త్వరలోనే ప్రకటించబడుతుంది. ఈ ధరకూడా సరసంగానే ఉండగలదు.

25మంది జపాన్ జాలరుల జాడ తెలియని స్థితి

టోక్యో, నవంబర్ 11

తమ పడవలోని ఇంజన్‌కు నిప్పు అంటుకున్న కారణంగా 25మంది జాపనీస్ జాలరులు సముద్రంలో మునిగి మరణించి ఉండవచ్చునని భావిస్తున్నారు.

ఎన్.జి.ఓ.ల జీతాలు హెచ్చించే అవకాశం ప్రస్తుతానికి లేదు

అసెంబ్లీలో ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11

అచిర భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన నాన్‌గెజిటెడ్ సిబ్బంది జీతాల స్కేళ్ళను హెచ్చించే అవకాశం లేదని రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థికమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి నేడు స్పష్టంచేశారు.

ఒక ప్రశ్నకు సమాధాన మిస్తున్న మంత్రి, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం సంతృప్తికరంగా లేదని అన్నారు. తృతీయ ప్రణాళికా లక్ష్యాలను సాధించడానికి వనరులను వృద్ధి పరచుకోవలసి ఉన్నదన్నారు.

ఈ దశలో రాష్ట్ర ప్రభుత్వం నాన్‌గెజిటెడ్ సిబ్బంది వేతనాల స్కేళ్ళను హెచ్చించినట్టయితే అదనంగా రెండు కోట్ల మేరకు వ్యయం పర్వడగలదని ఆయన అన్నారు.

ధరల అదుపుదల

ధరలను అదుపులో పెట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెక్కు చర్యలు గైకొన్నాయనిమంత్రి అన్నారు.వీటిలో వినియోగదార్ల సహకారస్టోర్లుఏర్పాటు చేయడం ప్రభుత్వం నరసధరల దుకాణాలను ప్రారంభించడం మొదలగునవి పేర్కొన్నారు. ప్రతి పెద్ద పరిశ్రమలోను వినియోగదార్ల స్టోర్లు ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. ప్రభుత్వం పరిస్థితిని కనిపెట్టి ఉన్నదని అవసరమైనప్పుడల్లా ధరలను అదుపులో పెట్టడానికి తగు చర్యలు గైకొనగలదని అన్నారు.

అంతకు ముందు శ్రీ ఇ. అయ్యపురెడ్డి, శ్రీ సి డి. నాయుడు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి గత సంవత్సరం మొత్తం 102 కోట్ల రూపాయలు రెవెన్యూలో నుండి 32 కోట్ల 49 లక్షల రూపాయలు ప్రభుత్వోద్యోగుల వేతనాల క్రింద ఖర్చయినాయని తెలిపారు. రిటైరయిన ఉద్యోగుల పింఛను క్రింద అవుతున్న వ్యయం రాష్ట్ర రెవెన్యూలో 1.94 శాతం టి. ఎ. డి. ఎ ల క్రింద అవుతున్న ఖర్చు 3.16 శాతం, ప్రభుత్వ వాహనాల ఖరీదు, నిర్వహణ, పెట్రోల్ ఖర్చు 0.52 శాతం ఉన్నట్టు చెప్పారు.

పొదుపు చర్యలు

వ్యయంలో పొదుపు సాధించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు గైకొన్నదన్న ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్యోగులను తొలగించడం తదితర చర్యల ద్వారాప్రతిశాఖలో 10 శాతంఖర్చు తగ్గించడం జరిగిందన్నారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పెరెక్టు చేసిన వారిని, ఐదారేళ్ళ సర్వీసు కలవారిని కూడా పొదుపు పేరుతో తొలగించారని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అనగా వర్మమెంట్ ఉద్యోగుల సేవలని తొలగించలేదని మంత్రి చెప్పారు.

జమ్మూలో ప్రజాపరిషత్ కార్యకర్తల ప్రదర్శనలు

పోలీసులతో ఘర్షణలలో 91 మందికి గాయాలు

జమ్మూ, నవంబర్ 11 (పి.టి.ఐ)

శ్రీ షమ్సుద్దీన్ నాయకత్వాన ఏర్పడిన రాష్ట్ర నూతనప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాపరిషత్తు నేడు జమ్మూలో జరిపిన నిరసన ప్రదర్శనలలో 60 మంది పోలీసులతో సహా 91 మంది గాయపడ్డారు.

గాయపడ్డవారిలోపోలీసుఇన్‌స్పెక్టర్ జనరల్ కూడా ఉన్నారు.

ప్రదర్శకులు రెండు గంటలసేపు ఎడతెరిపి లేకుండా రాళ్ళురువ్విన ఫలితంగా పోలీసు సిబ్బందికిగాయాలు తగిలినవి.

లాఠీఛార్జీలో గాయపడినవారిలో పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ శామ్‌లాల్ శర్మకూడా ఉన్నట్టు పరిషత్తుకుచెందిన వారొకరు పేర్కొన్నారు. ప్రదర్శకులలో ముగ్గురికి తుపాకిగుండ్లు తగిలాయనీ లాఠీఛార్జీలో 60 మంది గాయపడ్డారని కూడా ఆయన పేర్కొన్నారు.

గాయపడిన ప్రదర్శకులు, పోలీసు సిబ్బందిలో 15 మంది ని ఆసుపత్రిలో చికిత్సకై చేర్చారు.

ప్రదర్శకులపై కాల్పులు జరపలేదని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ యల్.డి. ఠాకూర్ అన్నారు కారణాలకు ఉత్తర్వు జారీకావలేదని ఆయన స్పష్టీకరించారు.

పరిషత్తు కార్యకర్తలు యిలా శాంతి విరుద్ధంగా అరాచక ప్రవర్తనకు పూను

(మిగతా 8వ పేజీలో)

డీలక్స్ బస్సు లారీకి ఢీకొని 15 మందికి గాయాలు

బోయన్‌పల్లి ఆక్ట్రాయ్ చౌకీవద్ద దుర్ఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11

అదిలాబాద్-హైదరాబాద్ డీలక్స్ బస్ నేడు సాయంత్రం బోయన్‌పల్లివద్ద ఉన్న ఆక్ట్రాయ్ చౌకీఎదుట ఆగిఉన్న లారీని ఢీకొన్న ప్రమాద సంఘటనలో 15 మంది గాయపడ్డారు.

గాయపడిన 15 మందిలో కండక్టర్ మరొకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

ఈ దుర్ఘటన స్వయంగా చూచినవారొకరు యీలా వర్ణించారు.

ఎ పి టి 6193 నంబరు కల లారీ ఆక్ట్రాయ్ చౌకీ ముందు ఆగి ఉన్నది

(మిగతా 8వ పేజీలో)



ప్రణాళికద్వారా భద్రత

పంచవర్ష ప్రణాళిక, మిలిటరీ కృషి వేరని అభిప్రాయపడరాదు. వాస్తవానికి పంచవర్ష ప్రణాళిక మిలిటరీ కృషిలో ఒక భాగమే. మనం అన్ని రంగాలలోనూ, మిలిటరీ, విజ్ఞానశాస్త్ర, ఆర్థిక, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో సర్వసన్నద్ధులమై వుందాం.

ఆర్థిక రంగములో పటిష్టమై, ఉత్పత్తిని సాధించిన దేశం ఎటువంటి ఉపద్రవాన్నైనా ఎదుర్కొనగలదు.

భద్రతద్వారా అభివృద్ధి

పంచాంగం

మంగళవారం

12-11-1963

శ్రీ శోభకృతు సంవత్సర నిజ ఆశ్వీయుజ బహుళ ద్వాదశి తెల్లవారు జామున 5-5 వరకు. ఉత్తర ఉదయం 8 18వరకు వర్జ్యం సాయంత్రం 5-30 మొదలు 7-16 వరకు.

వ్యాపారములకు - వెడి బంగారాలు తేజి, ప్రతి నూలు మంది నూనెగింజలు తేజి ధాన్యాలు అపరాలు తేజి

రైతులకు:— ఎరువులు తోలుటకు మంచిది.

మంచి చెడ్డలు: ప్రయాణాలకు. అధికారులను దర్శించుటకు. దస్తావేజులు వ్రాయుటకు. వ్యాపార ప్రయత్నాలకు స్థిరాస్తి లావాదేవీలకు. స్పెక్యులేషన్‌కు మంచిదికాదు. సంగీత సాహిత్యాలకు అనుకూలము.

అదృష్ట సంఖ్యలు:.7-8-9.

ఆంధ్రభూమి

మంగళవారం, నవంబరు 12-63

విద్యారంగ సంస్కరణ

చిరకాల జడత్వం తరువాత ఒక్కసారిగా మేల్కొని, త్వరితంగా అభివృద్ధి చెందాలని తహతహలాడే జాతికి అన్ని రంగాలలోనూ రకరకాల కష్టాలు, అవరోధాలు, ఎదురౌతాయి. అడుగడుగునా సమస్యలు తయారై, అనుకున్న ప్రగతి సాధించలేక పోవడంతో నిస్పృహ ఎక్కువై అభిప్రాయ భేదాలు, తగాయిదాలు ముదురుతాయి. అధికార రాజకీయాలు అనే పొగమంచు అన్ని రంగాలనూ ఉక్కిరిబిక్కిరి చేస్తే యిక అడగనక్కర లేదు. పారిశ్రామిక అభివృద్ధి ఎందుకు సాధించలేక పోతున్నాము? వ్యవసాయరంగంలో ఉత్పత్తి పెరగడం లేదేమి? మునిసిపల్ పరిపాలన అధ్వానంగా ఉందేమి? విద్యారంగంలో యిన్ని సమస్యలుత్పన్నమవుతున్నాయేమి? అన్నీ ప్రశ్నలు, గోష్ఠులూ, సమావేశాలూ, సదస్సులూ ఏర్పాటు చేసి పెద్దలందరూ చర్చిస్తారు. స్పష్టమైన జవాబులు దొరకవు. ఒకవేళ పరిష్కార మార్గాలు దొరికినా, పెద్దలు వాటిని ఆచరణలో పెట్టలేరు. కారణం రాజకీయాలు.

అన్ని సమస్యలూ అక్కడకు వచ్చి ఆగుతాయి.

ఢిల్లీలో ఏర్పాటైన వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, ప్రధాని నెహ్రూ గంభీరంగా మాటాడారు. విద్యారంగంలోని లోపాలేమిటో వివరించారు. శ్రీ హుమయూన్ కబీర్ చక్కని సూచనలు చేసారు. మనరాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఎంతో దూరదృష్టితో మాటాడారు. అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, విజ్ఞానులు — వారికి సమస్య అసలు స్వరూపమేమిటో తెలుసు. సరిదిద్దే పద్ధతులు తెలుసు. అధికారం కూడా వారి చేతిలోనే ఉంది. ఐనప్పటికీ విద్యాప్రమాణాలు రోజు రోజుకూ పడిపోతున్నాయి. కీలకం ఎక్కడున్నదో వారికి తెలుసు. ఐనా, అంతటి పెద్దలూ కొన్ని కారణాలను పైకి చెప్పగల్గుతారు. కొన్నింటిని చెప్పలేరు.

సమావేశంలోని ప్రసంగాలన్నింటిలోనూ ఒక ముఖ్యమైన లోపం గోచరిస్తుంది. అందరూ విద్యారంగంలోని సమస్యలను వాటికవి వేరుగా, విడదీసి చర్చించారుగాని సమకాలీన ఆర్థిక, రాజకీయ, సామాజిక, పరిస్థితులను లెక్కకు తీసుకొని ఆ దృష్ట్యా పరిశీలించ లేదు. ఉపాధ్యాయులను సరియైన వారిని ఎంపిక చేసి, సముచితమైన వేతనాలు ఏర్పరిస్తేగాని అభివృద్ధి సాధించడం కష్టమన్నారు నెహ్రూ. అక్షరాలా నిజం. ఐతే, ఆ రెండింటినీ సాధించడమెలాగ? వేతనాల దగ్గరకు వచ్చేసరికి ప్రభుత్వం దగ్గర డబ్బులేదు. అంచేత సముచితమైన వేతనం అనేది అసాధ్యం. పోతే, ఉపాధ్యాయ వృత్తికి సరియైన వారిని ఎంపిక చేయడమంటే—అదీ కుదరదు. జీతం సంగతి అటుంచి, కమ్యూనల్ జి. వో. లు, ప్రత్యేక వర్గాల వారికి ప్రత్యేక సదుపాయాలు. రాజకీయ వర్గాలో భాలు, అవినీతి, ఆశ్రిత పక్షపాతం-యివన్నీ వస్తాయి. విశ్వవిద్యాలయాల పరిపాలనే కల్మషమైన సంఘటనలు అనునిత్యమూ రచ్చకెక్కుతూంటే, సెకండరీ, ప్రాథమిక పాఠశాలల సంగతి చెప్పేదేముంది?

సమాజంలోని నైతిక, విలువలనుండి, ప్రమాణాల నుండి విడదీసి విద్యారంగాన్ని చూడడం అసంగతం. అధికార రాజకీయాలు, ముఠాలు, తగాయిదాలు, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, కుల తత్వం - వీటి ప్రభావంనుండి ఉపాధ్యాయులుగాని, విద్యార్థులుగాని ఎలా తప్పించుకోగలరు? ఉపాధ్యాయుడికి సమాజంలో వెనుకటి గౌరవం లేదు. వారి ప్రతిభా పాండిత్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. నేటి సంఘంలో విజ్ఞానానికీ పాండిత్యానికీ, సత్శీలానికీ ఆదరణ లేదు. వోట్ల బలానికీ, డబ్బుకూ, అధికారానికీ ఉన్న విలువ మరిదేనికీ లేదు. ప్రత్యక్షంగా అనుభవిస్తున్న ప్రభావాలనుండి విద్యార్థి లేత మనస్సు ఎలా తప్పించుకుంటుంది. హైస్కూలు హెడ్మాస్టరుకు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు యిచ్చే గౌరవం ఏపాటిదో విద్యార్థి స్వయంగా చూస్తున్నాడు. వేదిక లెక్కి గంభీరమైన నీతులు వల్లించే ఫోటానాయకులు, సమితి చైర్మన్లూ, పరిషత్తు చైర్మన్లూ అయితే, టీచర్ల మీద ఎక్కడ లేని పెత్తనమూ చెలాయిస్తారు. దైనందిన వ్యవహారాలలో కలగ చేసుకుంటారు. విద్యార్థుల ఎదుటనే టీచర్లను చులకన చేసి వ్యవహరిస్తారు.

విద్యారంగాన్ని గందరగోళంగా తయారు చేసిందెవరు? విద్యార్థులా, ఉపాధ్యాయులా, రాజకీయ నాయకులా? కులతత్వం కాలేజీలలోకి కూడా ప్రవేశించింది. విద్యార్థులు కూడా ఆ ప్రలోభానికి లొంగిపోతున్నారు. వారిని నిందించి ప్రయోజనం లేదు, పాఠశాలలలో సీట్లు, పరీక్షలలో "క్లాసు" రావడం, తదువరి ఉద్యోగ ప్రయత్నాలు-అన్నీ రాజకీయ పార్టీ పక్షం పై ఆధారపడి ఉన్నప్పుడు విద్యార్థులు మాత్రం ఏం చెయ్యగలరు? చుట్టూరా ఉన్న వాతావరణం నుండి తప్పించుకోవడం కష్టం. అంచేత వాళ్లూ పెద్దలనే అనుకరిస్తున్నారు.

పాఠ్యగ్రంథాలు జాతీయకరణ చేయడంనుండి విద్యారంగ సమస్యలన్నీ రాజకీయ సుడిగుండంలో పడి కొట్టుకుంటున్నాయి. విద్యావిధానంలో రోజుకొక కొత్త సంస్కరణ వస్తుంది. ఒకొక్క రాష్ట్రం ఒకొక్క పద్ధతి అవలంబిస్తుంది. ఈ అయోమయం చాలదన్నట్లు హిందీ-ఇంగ్లీషు భాషల వివాదం ఒక్కటి వచ్చి పడింది. విద్య యొక్క లక్ష్య మేమిటనేది అందరూ విస్మరించారు, ప్రభుత్వానికి గణాంక వివరాలు కావాలి. ఈ సంవత్సరంలో ఎన్ని స్కూళ్లు కొత్తగా తెరిచారు, ఎందరు విద్యార్థులు కొత్తగా బడిలో చేరారు, - అవే ముఖ్యమై అభివృద్ధి అంటే అదేననే మానసిక స్థితికి పాలకవర్గం వచ్చేసింది. అంతేగాని, పాఠశాలలను ఏ హంగులూ లేకండా ఎక్కువ చేయడంవల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని ఎవరూ బాధ పడడం లేదు. కేవలం అక్షరాస్యత ఎక్కువైతే చాలు. అదొక్కటే విద్యకాదనే అంశాన్ని వారు పట్టించుకోవడం లేదు.

స్వాతంత్ర్యం వచ్చి పదహారు సంవత్సరాలు గడచినా, యిప్పటికింకా విద్యారంగంలో ఒక స్థిరమైన వ్యవస్థ ఏర్పడలేదు. పాతవ్యవస్థను చిందరవందర చేశారు; కొత్తది నిర్మించలేక పోతున్నారు. విద్య యొక్క లక్ష్యమేమిటి? విద్యార్థులకు ఎటువంటి శిక్షణ నిస్తున్నాము? రేపటిపౌరులుగా వారిని ఎంతవరకూ తీర్చి దిద్దుతున్నాము?-అనే ఆందోళనే మృగ్యమైంది. ప్రధాని నెహ్రూ, డాక్టర్ జాకిర్ హుసేన్ - మొదలైన అగ్రనాయకులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. కాని పరిస్థితి దాదాపు పూర్తిగా అదుపుతప్పిందికనుక, సంస్కరణ అనేది ఎక్కడ నుండి ప్రారంభింప చెయ్యాలో వారికీ అంతు చిక్కడం లేదు. రాజకీయ రంగంలోని కాలుష్యాలు తగ్గితే తప్ప, ఎంత ప్రయత్నించినా విద్యారంగాన్ని సంస్కరించడం అసాధ్యం.

ఏలూరు ఆదర్శ కళా సమితి వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు, నవంబర్ 11

శ్రీ గురజాడ ఆదర్శ కళా సమితి సప్తమ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన జరిగింది.

శ్రీ పుప్పాల స్వాగతవచనాలు పలికారు. హిందీ కళాశాల కేతన్ ప్రిన్సిపాల్ శ్రీ పిన్నింటి సత్యనారాయణ మాట్లాడుతూ కళ కళకోసం కాదని. కళ ప్రజల పురోభివృద్ధికి దోహదం చేయాలని అన్నారు.

యువరచయిత శ్రీ పి. వి. రత్నం మాట్లాడుతూ నాటకాలుగాని, నాటకాలుగాని కాలక్షేపం కోసం మాత్రమే ప్రదర్శించరాదన్నారు. కొంత మానసిక ఆనందం కల్గించడం కోసం ఉద్దేశించబడినా, ప్రజాబాహుళ్యంలో కొంత భావవిప్లవం కల్గించేటట్లు వున్నప్పుడే దేశం పురోగమిస్తుందని ఆయనఅన్నారు ప్రముఖ నవలా రచయిత శ్రీ కొండముది శ్రీ రామచంద్రమూర్తి మాట్లాడుతూ ఉత్తమ నాటకాలనే ప్రేక్షకులు చూడగోరకూడదని, ఉత్తమ నాటకాలు రావడానికి నటులు, రచయితలు చేదోడు వాదోడుగుగా, ఒకరినొకరు అర్థం చేసుకొంటూ పయనించాలని అన్నారు.

వత్తలంతా శ్రీ గురజాడ ఆదర్శకళా సమితి కృషిని ప్రశంసించారు. శ్రీ కోరాడ నరసింహారావు డాక్టర్ రాజారావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఇకనుంచి ఈ కళామందిరానికి డాక్టర్ రాజీ కళా మందిరంగా వ్యవహరించగలదని శ్రీ ఆర్నెపల్లి ప్రకటించారు.

అనంతరం శ్రీ పుప్పాల వ్రాసిన "మారిన మనసులు" అను సాంఘిక నాటిక ప్రదర్శించారు. శ్రీ ఆర్నెపల్లి సూర్యనారాయణ దర్శకత్వం వహించారు. శ్రీయుతులు ఆర్నెపల్లి రామమోహనరావు, తాళారావు, ఉమామహేశ్వరరావు, టి. యస్. మణ్యం నటించారు. శ్రీయుతులు కేతి. అంబటి యులు అప్పారావు సంగీతం సమకూర్చారు శ్రీ మోహనరావు "కళాజీవి" ఏకపాత్రాభినయం చేశారు.

రాజకీయ పరిణామాలోకనం

కమ్యూనిస్టు చైనాలో న్యాయ వ్యవస్థ

జి. ఎన్. పథక్

పార్లమెంటు సభ్యుడు

న్యాయ శాసనాల లక్ష్యం న్యాయ పరిరక్షణ న్యాయసాధన నిమిత్తమే న్యాయ స్థానాలు, న్యాయవాద వృత్తి ఏర్పడ్డాయి. నా యవిచారణ విధానం న్యాయ వ్యవస్థ వ్యక్తుల హక్కులను మట్టుపెడితే అక్కడ మానవ జీవితం పరమ దుర్భరమే అవుతుంది. అటువంటి న్యాయ వ్యవస్థ ఉద్దేశించిన లక్ష్యసాధనకు ఉపయుక్తం కాకపోగా మానవ సాగరికతకే ఒక మచ్చగా తయారవుతుంది.

కమ్యూనిస్టు చైనాలో శాసనాలు న్యాయవిరుద్ధంగా ఉన్నాయి. న్యాయ స్థానాలు, న్యాయవాదులు ప్రభుత్వానికి అణగిమణిగి ఉంటారు. చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పాటుకాగానే ఒక్క కలం పోటుతో అంతకుముందున్న శాసనాలన్నిటినీ రద్దుచేశారు. ఇంతవరకు అక్కడ ఒక నిర్దిష్టమైన న్యాయ శాసనాలంటూ ఏమీ ఏర్పడలేదు ఇప్పుడు ఉన్న శాసనాలు టూ ఏమీ లేవు ఇప్పుడు ఉన్న శాసనాలలో చాలావరకు పరిపాలనా సంబంధమైన ఆదేశాల వంటివి చైనాలో న్యాయశాస్త్ర విషయాలు ప్రచురించే ఒకే ఒక పత్రిక ఉన్నది. అదీ బయటకు విదేశాలకు పంపడానికి వీల్లేదని చైనా ప్రభుత్వం నిషేధించింది.

ప్రభుత్వ ఆజ్ఞలను ధిక్కరిస్తే మరణ శిక్ష

చైనాలో కమ్యూనిస్టు ఏర్పడిన అనంతరం నేరాలసంఖ్య పెరిగింది, ఇటువంటి నేరాలను సామూహిక విచారణ పద్ధతిన నేరస్తులందరినీ నిలబెట్టి విచారించాలని చైనా న్యాయస్థానం నిర్ణయించింది. చైనాలో పర్యటించి పరిశీలన జరిపిన అంతర్జాతీయ న్యాయశాస్త్ర వేత్తల సంఘం చైనాన్యాయస్థానాలు ప్రభుత్వ ఆజ్ఞలను ధిక్కరించినందుకు. కార్మికులలో అశాంతి, అలజడి కలిగినందుకు, కమ్యూనిస్టులనుంచి పారిపోవడానికి ప్రయత్నించినందుకు. పునరణశిక్షణలోనూ పలు రకాల కఠినశిక్షలు విధించాయని పేర్కొన్నది చైనాలో ప్రజలను మానసికంగానూ, శారీరకంగా పూర్తిగా బానిసలుగా తయారుచేశారు. మానవీయతకు తావులేకుండా చేశారు. చైనా ప్రజలకు మానవహక్కులనేవి లేకుండా చేశారు

మరణశిక్ష విధించదగు తీవ్రనేరాల నిర్వచనాలు కూడా అత్యంత అసందిగ్ధంగా ఉన్నప్పుడు, ప్రభుత్వ శాసనాలను రాజకీయ ప్రతిపక్షీయులను అణచివెయ్యడానికి వినియోగిస్తున్నప్పుడు వ్యక్తి స్వాతంత్ర్యానికి స్వస్తి చెప్పడం జరుగుతుంది అపరిస్థితులలో వ్యక్తి స్వాతంత్ర్యం నామరూపాలు లేకుండా పోతుంది. 1954వ సంవత్సరారంభం నుంచి 1959 వరకు దాదాపు 800,000 మందిని ఇలా మట్టుపెట్టడం జరిగిందని మావో త్సేటుంగ్ కూడా ఒప్పుకొన్నారు అయితే ఇంకా చాలా ఎక్కువ నిర్వచనాలు కూడా అత్యంత అసందిగ్ధంగా ఉన్నప్పుడు, ప్రభుత్వ శాసనాలను రాజకీయ ప్రతిపక్షీయులను అణచివెయ్యడానికి వినియోగిస్తున్నప్పుడు వ్యక్తి స్వాతంత్ర్యానికి స్వస్తి చెప్పడం జరుగుతుంది అపరిస్థితులలో వ్యక్తి స్వాతంత్ర్యం నామరూపాలు లేకుండా పోతుంది. 1954వ సంవత్సరారంభం నుంచి 1959 వరకు దాదాపు 800,000 మందిని ఇలా మట్టుపెట్టడం జరిగిందని మావో త్సేటుంగ్ కూడా ఒప్పుకొన్నారు అయితే ఇంకా చాలా ఎక్కువ

న్యాయవాద వృత్తిపై నిషేధం

చైనాలో న్యాయవాదులకు స్వాతంత్ర్యం లేదు వారికి స్వాతంత్ర్యం ఉంటే నిందితుడు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోడానికి వారి సహాయం పొందడానికి అవకాశముంటుంది కొమిన్ టాంగ్ ప్రభుత్వం స్థాపించిన న్యాయ స్థానాలను చేసిన శాసనాలను రద్దు చేయడంతో న్యాయవాద వృత్తి కూడా రద్దు అయింది చైనాలో ప్రభుత్వం మారడంతోనే న్యాయవాదుల కార్యాలయాలు మూసివెయ్యబడ్డాయనీ, ప్రయివేటు న్యాయవాద వృత్తి నిషేధింపబడిందనీ తెలియవస్తున్నది.

చైనాలో ప్రస్తుతం ఉన్న న్యాయవాదులు ప్రయివేటు లాయర్లు కారు. వారంతా కేవలం ప్రభుత్వ ఉద్యోగులు నిందితునిపక్షాన వాదించే న్యాయవాది కూడా నిందితుని ఇష్టాయిష్టాలకు అనుకూలంగా వాదం చెయ్యవలసిన అవసరం అంటూ ఏమీలేదు. ఆయనవిధి అల్లా ప్రభుత్వానికి అనుకూలంగా ఉండడమే. ఆ న్యాయవాదినిందితుణ్ణి నేరం ఒప్పుకోమని నయానా భయానా నచ్చచెప్పుతోవచ్చు. ఆ ప్రయత్నం విఫలమైతే నిందితుని రహస్యాలన్నీ ఆయన బయటపెట్టవచ్చు ఈ రకం న్యాయ విచారణ పద్ధతిపై వ్యాఖ్యానిస్తూ ప్రొఫెసర్ పావో—చువాన్-లెంగ్ "చైనా దేశపు న్యాయవాది ప్రయివేటు హక్కులను గురించి వాదించే లాయరుకాదు. ఆయన కేవలం ప్రభుత్వం నియమించిన బంటు"అన్నారు

కేవలంనామాత్రమైంది న్యాయస్థానాలు నిర్వహించే సామూహిక న్యాయ విచారణ సమయంలో కొన్ని వేలమంది ప్రజలు నిందితునిపై నేరాలు మోపడానికి ముందుకు వస్తారు. నిందితుడు తన నేరం ఒప్పుకోవడం - ఒప్పుకొనేటట్టు చెయ్యడం ఇక్కడ మామూలు పద్ధతి దాంతోనే నిందితుడు నేరంచేసినట్లు భావించబడుతుంది. నిందితుడు తన నిర్దోషిత్వం నిరూపించుకోడానికి వీలులేదు అటువంటి ప్రయత్నమే నిషిద్ధం అల్లా ప్రయత్నిస్తే ప్రభుత్వాన్ని ధిక్కరించినట్లే అవుతుంది. అది చైనా న్యాయశాస్త్రం ఏ పరిస్థితులలోనూ సహించదు.

వరంగల్‌లో కాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రభుత్వ సంకల్పం

అసెంబ్లీలో మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్. నవంబర్ 11

వరంగల్‌లో కాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సంకల్పించినట్టు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ పి. ఒ. సత్యనారాయణ రాజా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూమంత్రి పై విధంగా ప్రకటించారు.

ఆధునిక పరికరాల సహాయంతో కాన్సర్ వ్యాధికి చికిత్సచేసే సౌకర్యాలు ప్రస్తుతం హైదరాబాద్, విశాఖపట్టణం గుంటూరు, కర్నూల్ నగరాలలో మాత్రమే ఉన్నాయనీ, శాకినాడ ఆసుపత్రికి అనుబంధంగా కాన్సర్ చికిత్సాలయం ఉన్నప్పటికీ దానిలో ఆధునిక పరికరాలు లేవనీ మంత్రి అన్నారు.

రేడి ఆలజీలో అర్హత పొందిన డాక్టర్లు 21 మంది, సహాయకులు మరి 23 మంది ఈ ఆసుపత్రులలో పనిచేస్తున్నారని. 1961-62కు మొత్తం 9,732 మంది రోగులకు వీటిలో చికిత్స చేసారని మంత్రి తెలిపారు.

కాన్సర్ వ్యాధిని శాశ్వతంగా నివారించే చికిత్సా పద్ధతి ప్రస్తుతం లేదనీ, కేంద్రప్రభుత్వ సహాయంతో శాశ్వత నివారణకు ఆయుర్వేద వైద్యంలో చికిత్సా పద్ధతిపై ప్రయోగాలు జరుగుతున్నవని అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి తెలిపారు.

పత్రికలు కట్టలుకట్టే కొత్త పరికరం తయారీ

లండన్, నవంబర్ 11

త్వరత్వరగా పత్రికలను అడ్డంగా కూడా కట్టలు కట్టేయంత్రాన్ని బ్రిటనులో ఒక సంస్థ తయారు చేసినది.

ఇంతవరకూ బాడుకలో ఉన్న ఇట్టి యంత్రాలు పత్రికల కట్టలను 180 డిగ్రీలు ఎత్తి ఒక వైపుగా మాత్రమే కట్టు వేయగలవు ఈ యంత్రం అటు నుంచి ఇటు ఇటునుంచి అటూ కూడా దారమును బిగించుట్టూ చుడుతుంది ఈ యంత్ర సహాయంతో నిమిషానికి 20 కట్టలు కట్టవచ్చు

మేలసంగం గ్రామంలో గ్రామసభ

(ఆంధ్రభూమి విలేకరి)

సదాశివపేట నవంబర్ 11

సదాశివపేట పంచాయతి సమితికి చెందిన మేలసంగం గ్రామంలో గతనెల 29న జరిగిన గ్రామసభకు స్థానిక సర్పంచ్ శ్రీ సంగారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ పంచాయతీలోని లింగంపల్లి బోడిసెట్టిపల్లి గ్రామాలకు చెందిన ప్రజలుకూడా సభలో పాల్గొన్నారు. సదాశివపేట సమితి అధ్యక్షులు శ్రీ కె.రాంరెడ్డి. సమితి అధికారులుకూడా సభకు హాజరైనారు

పత్తికొండ

ఆస్పరి పంచాయితీ సమితి ప్రాంతంలోని యస్. జి. ఓలు. నాల్గవ తరగతి ఉద్యోగులు ఈనెల 6వ తేదీన ఆస్పరి గ్రామంలో శ్రీ యల్. పోతరాజు అధ్యక్షతన సమావేశమై "కోర్కెలదినమును" జరిపారు. సమావేశానికి హాజరైనవారందరు ఉద్యోగులు జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞను చేశారు. సభా అధ్యక్షులు శ్రీ యల్. పోతరాజు యస్. జి. వోలు, నాల్గవ తరగతి ఉద్యోగుల కోర్కెలను విశదంగా వ్యక్తీకరిస్తూ, ఐక్యతతో కోర్కెల సాధనకై ముందడుగు వేయాలన్నారు.

తర్వాత దు. 10ల కరవు భత్యాన్ని అందరి ఉద్యోగులకివ్వాలని, సచివాలయ, సచివాలయేతరోద్యోగుల మధ్య గల జీతాల వ్యత్యాసములను తొలగించాలనీ, కంపెన్సేటరీ అలవెన్సు పథకాన్ని అమలుపరచాలనీ, వీరు భోనసు పద్ధతి ప్రవేశపెట్టాలనీ. నాల్గవతరగతి ఉద్యోగులను యింటిపనులకు ఉపయోగించే పద్ధతులకు స్వస్తి చెప్పాలని కోరుటూ యేకగ్రీవ తీర్మానించారు.

హుజూరాబాద్ బేసిక్ స్కూల్ మంత్రి మండలి ఎన్నికలు

హుజూరాబాద్, నవంబర్ 12

హుజురాబాద్ స్థానిక ప్రభుత్వ బేసిక్ పాఠశాల శిక్షితుల మంత్రి మండలి ఎన్నికలు గత నెల 30వ తేదీన లెక్చరర్ శ్రీ గాబ్రిల్ అధ్యక్షతన జరిగాయి.

కె. రాజు బోసు (ముఖ్యమంత్రి) వి. భగవాన్‌రెడ్డి (స్టోరుమంత్రి) వయ్యద్ జామియా (ఆహార శాఖా మాత్యులు). వి. వీరస్వామి (సహాయక మంత్రి) వి.రాజశేఖరం.(సాంస్కృతికవ్యవహారాల మంత్రి) (సెక్రటరీ). ఎ. సదాశివరావు కె. సాలయ్య (క్రాఫ్ట్ మంత్రి) జయలింగం (విద్యామంత్రి). ఆర్. నాదబ్రహ్మం (నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మాత్యులు) వి. రాజబోస్ (ఆరోగ్యమంత్రి)

జానపాడులో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

హుజూర్ నగర్. నవంబర్ 11

గత నెల 29వ తేదీ నుండి 31వ తేదీ వరకూ హుజూరునగర్ సమితిలోని జానపాడు గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము సమితి అధ్వర్యమున నిర్వహింపబడినది. స్త్రీలకూ, పురుషులకు వేర్వేరుగా నిర్వహించిన ఈ శిబిరాలలో మూడు రోజుల వరకు 50 మందిపురుషులకు మరియు 40 మంది స్త్రీలకు సామాజికాభివృద్ధి వ్యవసాయము, పశుపోషణ సహకార పద్ధతులు మరియు కుటీర పరిశ్రమలందు శిక్షణ ఇచ్చారు శిబిరానికి శ్రీ ఆర్. యం. వి. అప్పారావు ప్రారంభోత్సవం చేసారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ కె.బంగారము కూడ పాల్గొన్నారు.

మంథెనలో పంచాయతీరాజ్ దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

మంథెన, నవంబరు 11

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంచాయతీరాజ్ దినోత్సవం జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ రాంకిషన్ రావు లోకే అధ్యక్షత వహించారు సమావేశంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.శ్రీ రామయ్యగుప్త పంచాయతీరాజ్‌గురించి వ్రాసిన స్వీయశాస్త్రగానం చేశారు. శ్రీ గీట్ల జనార్ధన్ రెడ్డి అధికార వికేంద్రీకరణ గురించి ఉపన్యసించారు విద్యార్థి సంఘ కార్యదర్శి ఎం. ఎ. అకీమ్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ఇండియాకు సిక్కిమ్ కాంగ్రెస్ కృతజ్ఞత

రంగూన్ నవంబర్ 11 (యు.ఎన్.ఐ)

సిక్కిమ్ రక్షణకు భారత ప్రభుత్వం ఏర్పాట్లు చేయడంపట్ల స్టేట్ కాంగ్రెస్ నిన్న కృతజ్ఞత ప్రకటించింది

ఈ నాటి 17వ వార్షిక మహాసభలు నిన్ననే పూర్తి అయాయి. చైనా దురాక్రమణమా. సరిహద్దులలో తిరిగి సేవలను కేంద్రీకరించడాన్ని ఈ పార్టీ ఖండించింది. మొత్తం 213 మంది ప్రతినిధులు ఈ సభకు హాజరైనారు.

సిక్కిమ్‌లో ఎన్నికలు జరపడానికి వీలుగా రాజకీయ సంస్కరణలను తేవడంలో విలంబన జరుగుతుండడంపట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ స్టేట్ కాంగ్రెసు రాజకీయ తీర్మానాన్ని ఆమోదించింది

గత సంవత్సరము జరగవలసి ఉన్న ఈ ఎన్నికలు అత్యవసర పరిస్థితి కారణంగా వాయిదా పడ్డాయి

1962 మార్చిలో కౌన్సిల్‌ను రద్దు చేసి అప్పటినుండి గత 20 నెలలుగా ఎన్నికయిన ప్రతినిధులే లేకుండా పరిపాలన కొనసాగించడం ప్రజా స్వామిక సూత్రాలకు విరుద్ధంలని పార్టీ అభిప్రాయంలో పేర్కొన్నది.

అభివృద్ధి పథకాలను అమలుపరచడంలో ప్రజాసహకారాన్ని పొందే నిమిత్తము గ్రామ, బజారు స్థాయిలలో పంచాయతీలను ఏర్పాటు చేయాలని ఈ పార్టీ కార్యవర్గం తీర్మానించింది.

సిక్కిమ్ ద్వితీయ ప్రణాళిక అమలుకు ఆర్థిక సహాయం అందజేయడం పట్ల భారత ప్రభుత్వానికి కార్యవర్గం కృతజ్ఞత తెలిపింది.

శ్రీ కాసిరాజు ప్రధాన్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికయారు.

ఆంధ్రప్రదేశ్‌ను వారపత్రికగా మార్చే యోచన

నిజామాబాదు జిల్లా సమాచార కేంద్రాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రమంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, నవంబర్ 11

నిజామాబాదులో నెలకొల్పిన జిల్లా సమాచార కేంద్రానికి రాష్ట్ర సమాచార న్యాయశాఖల మంత్రి శ్రీ పి వి నరసింహారావు ఈ నెల 8న ప్రారంభోత్సవం చేసారు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డి ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సమాచార కేంద్రం ప్రారంభోత్సవ సభకు అధికారులు అనధికారులు హాజరైనారు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ నరేంద్ర లూథర్ రాష్ట్రమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు అతిథులకు స్వాగతంచెప్పారు.

రాష్ట్రంలోని 17 జిల్లాలలో నెలకొల్పిన జిల్లా సమాచార కేంద్రాలు పని చేస్తున్నాయని మిగతా 8 జిల్లాలలో ఏర్పాటుచేసిన జిల్లా సమాచార కేంద్రాలకు వచ్చేనెలలో ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. కొత్తగా సమాచార కేంద్రాలు ఏర్పాటు అవుతున్న 8 జిల్లాలు: ఆదిలాబాదు, కర్నూలు, కడప అని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ సహాయంతో విజయవాడలో మరొక ఎత్తరగతి సమాచార కేంద్రాన్ని త్వరలో ప్రారంభించడం జరుగుతుందని శ్రీ లూథర్ తెలిపారు. సమాచార కేంద్రాల లక్ష్యాలను ఆశయాలను ప్రస్తావించారాయన.

రాష్ట్రమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ చతుర్థపంచవర్ష ప్రణాళికకాలంలో రాష్ట్ర సమాచార శాఖ బృహత్తర పథకాలను అమలుపరచ సంకల్పించిందన్నారు. వర్తమాన సంవత్సరంలో జిల్లాలమీద ఆరు చలన చిత్రాలను సమాచారశాఖనిర్మిస్తుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం నాలుగు భాషలలో మాస పత్రికగా వెలువడుతున్న ఆంధ్రప్రదేశ్ పత్రిక వచ్చే పంచవర్ష ప్రణాళిక కాలంలో వారపత్రికగా వెలువడుతుందని రాష్ట్ర సమాచారశాఖమంత్రి తెలియచేసారు. ఆంధ్రప్రదేశ్‌కు 3,500 ల కమ్యూనిటీ రేడియోసెట్లను సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని ఆయనచెప్పారు. ఈఏర్పాటు వల్ల కమ్యూనిటీ రేడియోసెట్లు కొరత తీరుతుందన్నారు.

జిల్లాలలో ఏర్పాటైన సమాచార కేంద్రాలను సాంస్కృతిక కేంద్రాలుగా మార్చుచేయడం జరుగుతుందన్నారు. ప్రతి పంచాయతి సమితిలోను సమాచార కేంద్రం నెలకొల్పవలసిన అవసరమెంతైనా ఉన్నదన్నారాయన. పంచాయతి సమితి ప్రాంతాలలో వీటిని నాటు మాత్రంగా నెలకొల్పినందువల్ల ప్రయోజనమేమీ ఉండదన్న అభిప్రాయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీ పి. వి నరసింహారావు వ్యక్తం చేసారు.

నిజామాబాదు కలెక్టర్ శ్రీ వి. ఎస్ రామన్, జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డి సభలో ప్రసంగించారు నిజామాబాదు జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి శ్రీ సింగ్ వందన సమర్పణ చేసారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనాలు జరుగాయి.

జనవాణి

పికెట్ ప్రాంతానికి బస్సు సౌకర్యం ఆవశ్యకత

ఆర్యా!

రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారు రాణిగంజి నుండి లాల్ బజార్ నకు రాష్ట్రపతిరోడ్ మీదుగా ఒక బస్సు 7 ఎ/4ను ఏర్పాటుచేసి నడుపుచున్నారు. ప్రజల సౌకర్యాల గురించి ఆలోచించి ఈ విధంగా క్రొత్త రూట్లు ఏర్పాటు చేస్తున్నందులకు ధన్యవాదాలు మ

కమలాపురం చేనేత పారిశ్రామికుల సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

కమలాపురం, నవంబర్ 11

కమలాపురంలో ఇటీవల మూడు వందల చేనేత పారిశ్రామికులు సమావేశమైనారు దీనికి పాపయ్య అధ్యక్షత వహించారు.

ఆర్థిక, ఆర్థికరంగములలో చేనేత పారిశ్రామికులకు కలుగుచున్న యిబ్బందులను తొలగించాలనీ స్థానిక చేనేత సహకార సంఘాలు కాని (తెలంగాణ ప్రాంతీయ చేనేత కాంగ్రెస్ కాని, పని చేయుచున్నదని ఆందువల్ల చేనేత పారిశ్రామికులు అనేక యిబ్బందులకు గురి అవుచున్నారని, సత్యులు విమర్శించారు హైదరాబాద్ సమితి చేనేత కాంగ్రెస్ అనే పేరుతో కమలాపురంలో ఒక సంస్థను ఏర్పాటు చేయాలని ఈ సమావేశము ఏకగ్రీవంగా తీర్మానించింది.

కడప జిల్లా కాశాబాద్ పంచాయతీ పరిధిలో గల గ్రామాల పారిశ్రామికులు సత్యులుగా చేర్పించే నిమిత్తం ప్రతి గ్రామములో గ్రామచేనేత కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు చేయడానికి ఈ సమావేశం సత్యులతో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కార్యదర్శులు సత్యనారాయణ, (అధ్యక్షులు కమలాపురం), సామల సర్వయ్య (ఉపాధ్యక్షులు కమలాపురం) బయిరి అప్పయ్య (జనరల్ కార్యదర్శి కమలాపురం). తవుటం రాజమౌళి (సహాయ కార్యదర్శి కమలాపురం). టి. రామయ్య (సహాయ కార్యదర్శి రామాపురం). చేలాల శ్రీహరి వగైరా పాల్గొన్నారు. (బోధిపతి కమలాపురం). మార్త పాపయ్య (తెలుపూరు), చీకటి రాజమౌళి (రంగాపురము). తుమ్మ రామదాసు (కమలాపురం), ముప్పం జగన్నాథం (లక్ష్మణపల్లె). జడల ముత్తిలింగం అంబాల శ్రీరాముల పేట). దాశి చంద్రయ్య (కందుగుల) పేరాలపల్లి సకలలూరు) చిందం రామచంద్రం (బుట్టారెడ్డిగూడెం) ఎలిగేటి సుదరయ్య సత్యులు

బోధన్ తాలూకాలో సహకార వారోత్సవాలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, నవంబర్ 11

సహకార వారోత్సవాల సందర్భంలో ఈ నెల 6వ తేదీన బోధన్ తాలూకా రుద్రూరు గ్రామంలో జరిగిన సభకు శాసన సభ్యుడు డాక్టర్ కె. వి. రెడ్డి, అధ్యక్షత వహించారు పండిత శివలింగ్ శ్రీ చలసాని కృష్ణారావు శ్రీ మాధవరావు దేశపాండే శ్రీ లింగయ సహకార ఉద్యమం ప్రాధాన్యతను వివరించిన ప్రసంగించి పేర్కొంటూ సభలో ప్రసంగించారు.

మర్నాడు సాయంత్రం పెంట గ్రామంలో జరిగిన సహకార వారోత్సవ సభకు బోధన్ సమితి అధ్యక్షులు శ్రీ శివన్ రావు సుధాకర్ అధ్యక్షత వహించారు. డాక్టర్ కె. వి. రెడ్డి, పండిత శివలింగ్ ప్రభృతులు సభలో ప్రసంగించారు.

ఆగస్టు మాసంలో బొగ్గు త్రవ్వకం

న్యూఢిల్లీ, నవంబర్ 12

గనులచీఫ్ ఇన్స్పెక్టరు అధికారికంగా చెలడిచేసిన వివరాలనుబట్టి 1968ఆగస్టు మాసంలో దేశంలో మొత్తం 826 బొగ్గుగనులలో బొగ్గుత్రవ్వకం జరిగిందనీ, వీటిలో రోజుకునగటున 82గీ 555 మంది కార్మికులకు పనిలభించిందని తెలుస్తున్నది ఇంతకుముందు నెలలో మొత్తం 828 గనులలో మాత్రమే బొగ్గుత్రవ్వకం జరుగగా, ఆ గనులలో రోజుకు సగటున 410,522 మంది కార్మికులకు పని లభించింది.

గుంటూరులో వెండి, బంగారం వర్తకుల సభ

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, నవంబర్ 11

శ్రీ నడిపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు అధ్యక్షతన, నగరంలో బంగారం వెండి, వర్తక సంఘంవారు గాంధీ పార్కులో బహిరంగ సభ జరిపారు. బంగారం కంట్రోలు ఆర్డరు రద్దుచేయాలని కోరుతూ, సంతకాల సేకరణ ప్రారంభమయిందనీ, ఈ బయల్దేరిన ఉద్యమాన్ని విజయవంతంచేయాలనీ, నిమ్మగడ్డ పాటి శివరావు అన్నారు.

రాష్ట్ర జనసంఘ్ అధ్యక్షులు శ్రీ కె. నారాయణ ప్రసంగిస్తూ ప్రభుత్వ శాఖలన్నీ సామాన్య ప్రజానీకాన్ని చెల్లగొట్టే విధానాలతో యీరావుచున్నవని వాని పరిణామాలు తీవ్రమైనవంచాల్సిన నాడు గాని ప్రభుత్వం ఆ విధానాలను మార్చటం చేయట లేదనీ, ప్రజాస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొంటూ, ప్రజల ఆర్థిక జీవితాన్ని గూడ నాశనం చేయడం సహించరాని విషయమనీ, బంగారం కంట్రోలు చట్టం ఆర్థిక సమస్యను తెచ్చిపెట్టింది. కనుక ఇది రద్దుచేయడానికి ఆందోళన జరగవలసిందేనని అన్నారు. ఈ బంగారంకంట్రోలు చట్టం వలన ప్రభుత్వం ఆశించిన ఆదాయాన్ని పొందలేకపోగా, దొంగ బంగార్ని అరికట్టకపోగా, పైపెచ్చు అవినీతికి, అక్రమాలకు కారణభూత మయిందనీ ఇంతకన్న దుస్థితి వేరే ఏ గానాలని ఆంధ్రప్రదేశ్ జనసంఘ్ అధ్యక్షులు అన్నారు.

కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ నేములపల్లి శ్రీ కృష్ణ ప్రసంగిస్తూ ఈ బంగారం కంట్రోలు చట్టం పామాన్య వ్యవస్థకు అనేక రకాల ఇక్కట్లను ఇబ్బందులను తెచ్చిపెట్టిందనీ లక్షలాది మంది నిరుద్యోగ సమస్యను సృష్టించిన ఈ చట్టం రద్దుగా వాలని వెనుక కమ్యూనిస్టులు కేంద్రానికి సమర్పించిన మహా విజ్ఞాపన పత్రం లోగూడ పేర్కొన్నారనీ, కమ్యూనిస్టుపార్టీ స్వర్ణకారుల సమస్య పరిష్కారం గావటానికి కృషిచేస్తుందనీ అన్నారు.

రాష్ట్రప్రభుత్వం ఈ సమస్యను 10 నెలలయినా పరిష్కరించకపోవటం చాలా దారుణంగా ఉన్నదనీ 4 లక్షలు కేటాయిస్తే, ఎన్నికుటుంబాలకు సరిపోతుందో అర్థంగావటం లేదనీ, అయినా మితిమీరిన ధనికారాధ్యయం చేయటం తెలిసిన మన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా బడ్జెటును పూర్తి చేసికొనటానికి గల మార్గాలను వెతకవలసి వుంటుందనీ అన్నారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలని రాజారావు 200 కోట్లు రాబడిపన్నువసూలుగాకుండా మిగిలిపోయిందనీ, తక్షణం వసూలు చేయాలనీ ఇలాంటి పనులు పూర్తి చేయకుండా తప్పుడు పనులు అమలుజరిపి సామాన్య మానవుడి పొట్ట గొట్టడం చాలా అక్రమమనీ ఈ లక్షణం పోవాలని శ్రీ కృష్ణ అన్నారు

వందన సమర్పణతో సభ ముగిసింది.

పొన్నూరులో విద్యారణ్య పీఠాధిపతి ప్రవచనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

పొన్నూరు, నవంబర్ 11

"వైయాకరణులు వైయాయకులు, మీమాంసకులు, వేదాంతులు మొదలగువారు వారి అభిమతము ననుసరించి కర్తగా, కర్మగా క్రియగా యెలా అనుకొన్నా పరబ్రహ్మ పదార్థ మొక్కటే అది నామ క్రియా గుణరూపరహితము అది యెక్కడున్నదీ అంటే ప్రతి ప్రాణిలోనూ. ఉంటుంది. తనలోనున్న "బ్రహ్మ"ను తెలుసుకొనుటకు మానవుడు నోన్న తీర్థయాత్రలు పుణ్యక్షేత్రాలు చూస్తున్నాడు ఎవలో నున్నదే అక్కడనూ దాన్ని తెలుసుకొనుటకు ప్రయత్నిస్తే, సాధిస్తే ఏ పుణ్యక్షేత్రాలు పోనక్కరలేదు దానిని తెలుసుకొనుటకు మానవుడు ప్రయత్నించాలి అదియే జ్ఞానయోగము అని విన్నవి సాయంకాల శ్రీ కన్యకాపరమేశ్వరి క్షేత్రంలో విడిదిచేసిన మైసూరు సంస్థానాంతర్గత విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ కృష్ణానందసరస్వతి స్వామి వారి తమ ఉపన్యాసంలో పేర్కొన్నారు సభకు సేలాది శ్రోతలు విచ్చేశారు.

స్వామీజీ యింకా యిలా అన్నారు: "జ్ఞాన యోగా సుస్థానము నకు నిష్కామ కర్మయోగము సాధనము అందుకు అంతఃశుద్ధి అవసరము పైమెరుగులు మోక్షదాయకములు కావు అంతఃశుద్ధికి ఆత్మ నియమము అవసరం మనస్సును అదుపులో పెట్టవలెను "సర్వం పరబ్రహ్మార్పణమస్తు" అనే సంకల్పంతో చేయాలి అరిషడ్వర్గములను జయించాలి ఇలా ఆచరించలంగా యోగాభ్యాసం చేసి, సిద్ధి పొందిన జ్ఞానులే నిజమైన పండితులు వారికి భేదభావం నశిస్తుంది "విద్యావినయ సంపన్నే బ్రాహ్మణే, గవి, హస్తిని, శునిచైవ శ్వపాకేచ పండితా స్సమదర్శినః" గీతాకారుడు సెలవిచ్చాడు అని సమదర్శియై జ్ఞానజ్యోతిగా మారిపోతాడు అంతవరకు మానవుడు తన కర్మనను పరించి జన్మలెత్తుతునే ఉంటాడు స్వర్గ నరకములు ఇహము దేజీవి అనుభవిస్తాడు దీర్ఘవ్యాధి లేదా కష్టం మొదలగు వ్యాధి యే నరకము అదిలేని జీవితమే స్వర్గము అలాంటి స్వర్గమును కూడ అరిగమించి, మోక్షప్రాప్తి నడుటకు నిష్కామ కర్మయోగము పరమ సాధనము యత్కరోషి యదశ్నాసి, యజ్జుహోషి, దదాసియత్, తత్కురు స్వమదర్పణం" అన్న భగవద్వ్యాపే ప్రమాణము."

అమెరికాలో విద్యాభ్యాసానికై నగరవిద్యార్థికి రోటరీ క్లబ్ స్కాలర్‌షిప్

ఈవన్ స్టన్ (ఇలినాయ్), నవంబర్ 11

ప్రపంచమంతటా క్లబ్బులున్న అంతర్జాతీయ రోటరీ క్లబ్బు సోమవారం నాడు ప్రకటించిన స్కాలర్ షిప్పులు పొందిన వారిలో అయిదుగురు భారతగ్రాడ్యుయేటు విద్యార్థులున్నారు.

అంతర్జాతీయ సద్భావాభి వృద్ధికోసం రోటరీ క్లబ్బువారు రోటరీ ఫౌండేషన్ ఫెలోషిప్ పేరుతో ఈ స్కాలర్ షిప్పులు ఇస్తుంటారు. భారత విశ్వవిద్యాలయాలలో చదవడానికి అయిదుగురు అమెరికనులకు కూడా స్కాలర్ షిప్పులిచ్చారు. వారిలో ఒకాయన బ్రిటిల్ రాక్ (అర్కన్సాస్) నివాసి అయిన జాన్ ఎం. కార్లెండ్ మద్రాసు విశ్వవిద్యాలయంలో చేరుతారు.

భారతీయుల పేర్లు ఇవి:

ప్రవీణ్ ఎం. దేశాయ్ (మద్రాసు) మాంచెస్టర్‌లో (ఇంగ్లండు) ఉన్న విక్టోరియా యూనివర్సిటీలో చదువుతారు. మైసూర్ జి ఎం. నరసింహస్వామి (బెంగుళూరు) హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుతారు. మిస్ భూపాలం కె పుణ్యావతి (బెంగుళూరు:) కోపెన్ హాగన్ (డెన్మార్కు) యూనివర్సిటీలో చదువుతారు జాస్పర్ సాహ్ని (పాణీపెట్, పంజాబ్); పెన్సిల్వేనియా యూనివర్సిటీలో చదువుతారు. చంద్ర ఎం వర్మ (హైదరాబాదు); ఇలినాయ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో చదువుతారు.

అంతరరాష్ట్రరహదారిమార్గంలో పబ్లిక్ వాహనాలకు పర్మిట్లు

రవాణా వ్యవహారాల సహకార సంఘాలకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ నవంబర్ 11

ఢిల్లీ, కలకత్తా అంతరరాష్ట్ర రహదారి మార్గంలో ప్రయాణంచేసేందుకు పబ్లిక్ వాహనాలకు పర్మిట్లుజారి చెయ్యవలసిందిగా పశ్చిమ బెంగాలు ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ రవాణాశాఖలకు అంతరాష్ట్ర రవాణా వ్యవహారాల సంఘం ఆదేశించింది ఈ ఆదేశాలనుఅనుసరించి ఈ రెండు రాష్ట్రాలలో చెరి ముప్పై చొప్పున మొత్తం 60 పర్మిట్లు జారీ చెయ్యవచ్చును. ఈ పర్మిట్ల సంఖ్యను నిమిత్తం నిర్వాహకులను ఎన్నిక చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచవలసి ఉన్న నియమనిబంధనలను కూడా అంతరరాష్ట్ర రవాణా వ్యవహారాల సంఘం రూపొందించడం జరిగింది. వీటిలో రవాణా వ్యవహారాల సహకార సంఘాలకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలన్న నిబంధన గమనార్హమైనది.

ఈ సౌకర్యం మూలంగా ప్రయోజనం పొందే నిమిత్తం రవాణా వ్యవహారాల సహకార సంఘాలను నెలకొల్పేందుకు వెంటనే కార్యక్రమం చేపట్ట వలసిందిగా కేంద్ర సమాచారశాఖ సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ రెండు రాష్ట్రప్రభుత్వాలను కోరడం జరిగింది

ఉరిశిక్ష పొందిన ఖైదీ నేత్రదానం

రాజకోట్, నవంబర్ 11 (పి. టి. ఐ)

అవసరమైన వారికి ఉపయోగించే నిమిత్తం ఉరికంబమెక్కనున్న ఖైదీ ఒకరు తన కళ్ళను నేడు దానంచేసారు

చున్నిలాల్ అనే నలభై సంవత్సరాల వయస్సుగల ఖైదీ ఉరికంబానికి ఎక్కేముందు తన కళ్ళనుదానం చేస్తానని ప్రకటించారు ప్రభుత్వం దీనికి అంగీకరించినట్టు గెజిట్‌లో నేడు ప్రకటించారు

ఒక అంధ బాలికకు తన కళ్ళు దానం చేయడానికి లోగడ ఒకసారి ఈ ఖైదీ సంసిద్ధత ప్రకటించారు. కాని ఆ బాలికకు ఈ కళ్ళు సరిపోవని అభిప్రాయపడ్డారు.

ఎగుమతుల ప్రోత్సాహానికి ఇతోధికకృషి ఆవశ్యకత

న్యూఢిల్లీ, నవంబర్ 11

ప్రపంచ మార్కెట్లలో అమ్మకం నిమిత్తం భారతదేశం పరవళ్లతో పాటు ఉత్పత్తులను విదేశీ కొనుగోలుదారు దృష్టికి తీసుకొని రావడానికి శీఘ్ర కృషి జరగవలసిన అవసరం ఎంతో ఉన్నదని ఈవేళ ఇక్కడ జరిగిన ప్రదర్శనల శాస్త్రాలిక సలహాసంఘ సమావేశంలో ఉద్ఘాటించబడింది ఈ సమావేశానికి కేంద్రప్రభుత్వ అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల మంత్రి శ్రీ మనూభాయ్ షా అధ్యక్షతవహించారు పశ్చిమ ఐరోపా, తూర్పుఐరోపా ఆఫ్రికా, పశ్చిమఆసియా దక్షిణ, ఆగ్నేయఆసియాలలో (ఆస్ట్రేలియా, న్యూజిలాండు లలో సహా) వివిధ దేశాలలో మొత్తం 25 ప్రదర్శనలలో భారత ఉత్పత్తులనాని ఈ సంఘం నిర్ణయించింది కొన్ని దేశాలలో పూర్తిగా భారతీయ ప్రదర్శనలను ఏర్పాటు చెయ్యాలనికూడా ఈ సంఘం నిర్ణయించింది.

ఇతవరకు జరిగిన వివిధ ప్రదర్శనల ప్రభావం లాభాన్నదీ సమీక్షించేందుకు, గడచిన అనుభవాన్ని పురస్కరించుకొని ఎగుమతుల అభివృద్ధి సంఘాలు అమలు పరచదగు కార్యక్రమాలు, తీసుకొనవలసిన చర్యలనుగురించి సూచనలు చేసేందుకుగాను కేంద్రప్రభుత్వ అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పాంచ్ డిక్షార్ అధ్యక్షుడుగా కొత్తదిగా ఒక సభ్యులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చెయ్యాలనికూడా ఈ సంఘం నిర్ణయించింది.

ఈ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర మంత్రి శ్రీ మనూభాయ్ షా ప్రతి సంగుమతుల అభివృద్ధిసంఘం కూడా తమ సరుకులకు గురించి ప్రచారంచేసే విషయమై అత్యంత శ్రద్ధవహించడానికీ, ప్రదర్శనలలో పాల్గొనడం ద్వారా తమ సరుకులను విదేశాలలో అమ్ముకొనడానికిగాను ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భారతదేశం ఎగుమతి చెయ్యగల సరుకులను విదేశీ కొనుగోలుదారు దృష్టికి తీసుకొని రావడానికిగాను ఢిల్లీ, బొంబాయి కలకత్తా, మద్రాసు, కొచ్చిన వంటి కేంద్రాలలో శాశ్వత ప్రదర్శనశాలలు కొన్ని ప్రదర్శన, విక్రయశాలలు ఏర్పాటు చెయ్యాలన్న ప్రతిపాదనను గురించి కూడా శ్రీ మనూభాయ్ షా ప్రస్తావించారు ఎగుమతులను పెంపొందించడంలో ఈ ప్రదర్శనలు ప్రముఖ పాత్ర వహించగలవనీ, ఈ విషయంలో ప్రభుత్వం వివిధ ఎగుమతుల అభివృద్ధి సంఘాలు పరస్పర సహకారంతో కలసి కట్టుగా కృషి చెయ్యాలనీ కూడా ఆయన అన్నారు.

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి జయంతి ఉత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

రాజమండ్రి, నవంబర్ 11

కవిసార్వభౌములు స్వర్గీయశ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి 98 వ జయంతి ఈ నెల 6 వ తేదీన ఇక్కడ జరిగింది.

ఉదయం వారి చిత్రపటాన్ని మేళతాళములతో ఊరేగించారు. పురప్రముఖ భవన ఆవరణలోని వారి విగ్రహమునకు శ్రీ రామేన ఆదినారాయణదీక్షితులు శాస్త్రోక్తంగా పూజలు సేసారు

సాయంత్రం వీరేశలింగం పురమందిరంలో యీ సందర్భంలో సాంస్కృతికోత్సవం శ్రీ ఎర్రసూరి మల్లికార్జున రావు అధ్యక్షతన పౌర సభ జరిగింది శ్రీ బుగ్గాపాపయ్యశాస్త్రి స్వాగతమిచ్చారు స్వర్గీయ కృష్ణమూర్తిశాస్త్రి వారు 60 సంవత్సరాలు తమ జీవితంలో సాహిత్య రచనతోనే గడపినమానవుడనీ, మొత్తం 20 పుస్తకాలు రచించారనీ, శ్రీ ఎర్రసూరి వారు తెల్పారు

శ్రీ రావళ కిరణశాస్త్రి పవిత్ర గోదావరీ రాజమండ్రి శాశ్వతకీర్తి గుర్తుగా పట్టున్నదో స్వర్గీయ కవిసార్వభౌములు అత్యుత్తమ సాహిత్య రచనలతో యీ నగరానికి ఔన్నత్యం ప్రసాదించాడన్నారు.

శ్రీ యీదర కొండలరావు (రాజానగరం సమితి ఉపాధ్యక్షులు) శ్రీపాదవారి శత జయంతి దేశవ్యాప్తంగా జరిగించాలన్నారు. వారి పుస్తకాలు పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించబడాలన్నారు.

శ్రీ ముట్నూరి సోమసుందరం పైపూచనను బలపర్చారు శ్రీ కలూరి సూర్యనారాయణ శాస్త్రి (కవిసార్వభౌముని దౌహిత్రులు) 1933 లో స్వర్గీయ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి అధ్యక్షతను జరిగిన సభలో తమ తాతగారి బహూకరించిన బడిన-88 కాసుల బంగారు కడియమును ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు వారి స్మృతికి బహూకరించనున్నామని చెల్లడిస్తూ-సభలో ప్రదర్శించారు.

శ్రీయుతులు తంత్రవిహితోగిరాజు, కోగంటిదుర్గామల్లి భాగ్యనరావు రామేన ఆదినారాయణ. మడిగ రాజారావు చేబోలు చిన్మయబ్రహ్మం, సి.బి.వి.సుబ్రహ్మణ్యశాస్త్రి. శ్రీ పాదసోమయాజులు అవసరాల రామరాజుగార్లు స్వర్గీయ కవిసార్వభౌముల సాహితీ సేవకు కృతజ్ఞతాపూర్వకంగా నివాళులర్పించారు.

శిల్ప పారిశ్రామిక సంఘం కార్యవర్గ సమావేశం

కాకినాడ, నవంబర్ 11

ఈనెల 8వ తేదీన ఏలూరులో జిల్లా కాంగ్రెస్ భవనములో అఖిలభారత శిల్ప పారిశ్రామికసంఘ కార్యవర్గ సమావేశం శ్రీ డి. యస్. ప్రకాశరావు అధ్యక్షతను జరిగినది.

సభకు వివిధ జిల్లాలనుండి పలువురు సభ్యులు హాజరైనారు

సాయంకాలము స్థానిక కాంగ్రెసు కార్యాలయంలో బహిరంగసభ జరిగినది సంఘాధ్యక్షులైన శ్రీ డి. యస్. ప్రకాశరావు అధ్యక్షత వహించారు. పైదరాబాదు గోల్డు అండ్ సిల్వర్ వర్కర్సు అసోసియేషన్ (శిల్ప పారిశ్రామిక సంఘ అనుబంధసంస్థ) అధ్యక్షులైన శ్రీ వై. ఎస్ రావు సభప్రారంభిస్తూ, కేంద్రప్రభుత్వం యిటీవల చేసిన సడలింపు ప్రభుత్వ ప్రతిపక్ష వర్గ నాయకులు కొంతమంది, వారే చేయించామని చెప్పుకుంటున్నారనిన్నీ, అది కేవలము. అమాయక స్వర్ణకారులను వారి స్వార్థపరత్వంకోసం మోసగించారని చేసే దుష్ప్రచారమనియు, ప్రభుత్వ ప్రతిపక్షనాయకులు ఎప్పుడైనా ఏమయినా చేయగలరేమోనను విషయం స్వర్ణకారులే గుర్తించుకోవలసిన బాధ్యత ఉన్నదనియు తెలియజేస్తూ, శాంతియుతమైన సక్రమ మార్గములద్వారా స్వర్ణకారులకు పునరావాసము కల్పించుటకు అవిరళకృషి చేస్తున్న శిల్ప పారిశ్రామిక సంఘమునకు స్వర్ణకారులెల్లరు సంపూర్ణ సహాయము నీయవలసినదనియు పేర్కొనారు.

రాష్ట్ర శిల్పపారిశ్రామిక కోశాధికారియైన శ్రీ వరదా బసవరాజు శిల్ప పారిశ్రామిక సంఘం 1948 సంవత్సరావతరణ పొందినట్లు కాలక్రమేణా అనేకఅవాంతరాలవల్ల అదిపటిష్టత కావకపోవడం తిరిగి 1962 సంవత్సరంలో ప్రస్తుత సంఘాధ్యక్షులైన డి. యస్. ప్రకాశరావు ఎన్నికైనప్పటి నుండి పంచవృత్తులకు సంబంధించిన వారికేగాక అందులో ప్రత్యేకముగా స్వర్ణకారుల నిమిత్తమై యీ సంఘ మహార్నిశలు సేవ చేస్తున్నదని తెలియజేసిరి

శిల్ప పారిశ్రామిక సంఘ పరిధావ కార్యదర్శి శ్రీ నలబాటి సంఘము, కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది. (స్వ. వి.)

గాలిపురం పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, నవంబర్ 11

రాష్ట్ర విద్యాశాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి లోధన్ మండలం పిట్లం గ్రామానికి వెళ్ళుతూ మార్గమధ్యలోనున్న అంకోలు గ్రామంలో జిల్లాపరిషత్తురోడ్డుకు ప్రారంభోత్సవం చేసారు. తర్వాత ఆయన గాలిపురం గ్రామాన్ని సందర్శించి స్థానిక పంచాయతీ నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.

గ్రామ సర్పంచ్ రాష్ట్ర మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి మెమొరాండాన్ని సమర్పించారు. గ్రామస్థుల విశాలంతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనానికి ఈ నెల 5 వ తేదీ సాయంత్రం ప్రణాళికల మంత్రి ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంలో జరిగిన సభకు నిజామాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు చేటువల్లి హనుమంతరెడ్డి అధ్యక్షత వహించారు. బాన్సువాడ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కి. గయ్యరాష్ట్ర మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి సన్మాన పత్రం సమర్పించారు.

చైనాలో ఆహార రేషన్ల పంపిణీలో పక్షపాతం

న్యూఢిల్లీ, నవంబర్ 11

పాంగ్ హైలో ఆహారం రేషన్లు ఇవ్వడంలో వర్గ విభేదం పాటించడం జరుగుతోందని వార్తలు అందాయి. ఉన్నత తరగతికి చెందిన సైనికదళ సభ్యులకు మాంసం, చెక్కెర, చిక్కుళ్లు, దుంపనూనె అదనపు రేషన్లు ఇస్తున్నారు.

ఎనిమిది తరగతుల సభ్యులకు ఇలా అదనపు రేషన్లు లభిస్తున్నాయి మొదటి తరగతికి చెందిన సభ్యులకు మామూలు రేషన్లకు మించి 4 కాట్టీల మాంసం ఒక్కొక్క కాట్టీ మమూరు 1 1/2 పౌనులకు సమానం లభిస్తున్నది. వీరు ప్రతినెలా 20 సిగరెట్లు ఉచితంగా 80 సిగరెట్ పెట్టెలు కొనుక్కోవచ్చు. సాంఘికంగా వారికి ఉండే హోదానుబట్టి వారు ఏ రకం సిగరెట్లు వాడాలో నిర్ణయించబడుతుంది.

1958 లో సిగరెట్లకు కూడా రేషనింగు పెట్టారు. అప్పటినుంచి అంతకు ముందు నుంచి సిగరెట్లుతాగే అలవాటున్నవారిని తప్ప కొత్తవారిని ఎవర్నీ సిగరెట్లు మట్టుకోనివ్వలేదు చైనాలో సిగరెట్లకు కూడా కరువే వచ్చింది.

భారత సైనికులకు ఆహారం బంగీలు

న్యూఢిల్లీ నవంబర్ 11

గత సంవత్సరం చేపా, లడఖ్ లో జరిగిన పోరాటాలలో అశక్తులైనభారత సైనికులకు వంచిపెట్టే నిమిత్తంలక్షలాది ప్రజలకు భోజన సౌకర్యం కల్పించాలని ఆదర్శ కోసం పాటుపడుతున్న ఒక సంఘం 300 సమగ్ర ఆహారపు బంగీలను ఇక్కడ ఈవేళ మధ్యాహ్నం రక్షణశాఖ సహమంత్రిసతీమణిశ్రీమతి డి.ఆర్. చవాన్ అందజేసింది. ఈ బంగీలను ఈ సంఘం తరపున శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ శ్రీమతి డి ఆర్. చవాన్‌కు సమర్పించడం జరిగింది.

ఈ బంగీలలో మాంసకృత్తులు పుష్కలంగాకల సమగ్ర ఆహారం. పోషకపదార్థాలతో తయారుచేసిన బిస్కెట్లు, చాక్లెట్లు మొదలైనవి ఉన్నాయి ఈసంఘం ఇతకుముందు భారతసైనికుల నిమిత్తం 1000 కిలోగ్రాముల బిస్కెట్లు పంపింది

ముస్తాబాద్‌లో కవిసన్మానం

ముస్తాబాద్, నవంబర్ 11

ముస్తాబాదులో కవిసన్మానం స్థానిక జిల్లాపరిషత్తు పాఠశాలలో ఆంధ్రప్రదేశావతరణ దినమును పురస్కరించుకొని శ్రీ పి. యల్. నర్సింహారావు అధ్యక్షతన సాహిత్య సమావేశము ఏర్పాటు చేయబడినది. నాలుగువందల మందివిద్యార్థులు అధ్యాపకులు సాహిత్యాభిమానులు పాల్గొనిన ఆ సమావేశంలో ప్రాంతపు సరసమధురకవి శ్రీమాన్ అచ్చి వెంకటాచార్యకవిని విద్యార్థులు నూతన వస్త్రములతో సన్మానించినారు కవిగారిసాహిత్య జీవితవిశేషములను నచనేదంతా భార్య తెలియ జేసినారు, కవిగారు సన్మానమునకు కృతజ్ఞతలు తెలిపి తమ ఖండ కృతులనుండి, "మాయూరు" "గోదాదేవి" యనస్వీయ కావ్యములనుండి రమణీయ ఘట్టములను చదివి సభికులను ఆనందములో ముంచివారు. బి. అచ్యుత రాజగారి సింహావలోకనతో సమావేశకుల కృతజ్ఞతలతో సమావేశము ముగిసినది.

భావి కార్యక్రమాలాపములను విశదవరచారు.

సంఘాధ్యక్షులైన శ్రీ డి. యస్. ప్రకాశరావు వారి అంతిమోపన్యాసంలో శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటించిన సడలింపు స్వర్ణకారులకు వృత్తికలుగలేదనియు, బంగారు నియంత్రణచట్టం అమలులోనికి రాని పూర్వముకూడా దేశములోని స్వర్ణకారుల జీవితం కడు దైన్యావస్థలో యున్నది గావున స్వర్ణకారులకు పర్యాప్తమైన వృత్తులుకల్పించుటయే వారి జీవన్మక్తి సాధనమనియు, ఆ లక్ష్యము సిద్ధించువరకు శిల్ప పారిశ్రామిక సంఘం తమ అవిరళ కృషిని శాంతియుత మార్గములద్వారా కొనసాగిస్తూనేఉండునని తెలియజేసిరి

జాతీయ అంతర్జాతీయ రాజకీయ రంగములలో మన దేశము అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న యీ సమయంలో ప్రభుత్వాన్ని పడగొట్టాలని కొంతమంది ప్రతిపక్ష వాదులు జేసే యత్నమే యీ హర్తాలుల రూపమని, ఇట్టి దానికి స్వర్ణకారులు ఇతర ప్రజలెవ్వరు సహాయమిచ్చుట మంచిదికాదని అధ్యక్షుడు శ్రీ డి యస్. ప్రకాశరావు చెప్పారు.

కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది. (స్వ. వి.)

'బంగారం కంట్రోల్ ఉత్తర్వును పూర్తిగా ఉపసంహరించాలి'

సత్తెనపల్లి సభలో వివిధ పార్టీల నాయకుల విజ్ఞప్తి

సత్తెనపల్లి, నవంబర్ 11

స్థానిక పరకులు, స్వర్ణకారుల అధ్యక్షతన శ్రీ త్రిపురమల్లు కోటయ్య అధ్యక్షతన ఇటీవల ఇక్కడ బహిరంగ సభ జరిగిన పట్టణ వాణిజ్య మండలి కార్యదర్శి కూనాగు వెంకటశేషయ్య మాట్లాడుతూ పూర్తిగా విఫలమైపోయిన బంగారం కంట్రోలుఉత్తర్వులను ఉపసంహరించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. తాలూకా జనసంఘ అధ్యక్షులు శ్రీ వందిరాజు శ్రీహరిరావు మాట్లాడుతూ బంగారం కంట్రోల్ ఉత్తర్వు ఆశయాలు నిర్దిష్టంచేయాగా బంగారం వృత్తిమీద జీవించే లక్షలాది స్వర్ణకారులు చిన్న చిన్న వ్యాపారస్తులు యితర కార్మికులు, నిరుద్యోగులు అయారని, అవదలో అవసరమునకు ఆదుకొను బంగారము బంగారము మీద కంట్రోలు వలన రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల యొక్క యిక్కట్లు చెప్పనలవిగాకుండా వున్నాయనీ, సోషలిజం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వము నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోగా అవసరవక విధానాల వల్ల లక్షలాది కార్మికులకు నిరుద్యోగము సంప్రాప్తమవుతున్నదనీ అన్నారు.

ప్రజల కుపయోగము లేని యీ బంగారు నియంత్రణ ఉత్తర్వులను ప్రతిష్ట కొరకు పాకులాడక ఉపసంహరించవలసినదిగా ఆయన కోరారు. తరువాత స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ కొమ్మూరి వెంకటేశ్వర్లు ఉపన్యసిస్తూ ప్రభుత్వం సవరించిన బంగారు కంట్రోలు ఉత్తర్వులు కేవలం కండ్లనీళ్ళు తుడవడం లాటిదేనని కాంగ్రెస్ గత 16 సంవత్సరాలలో నిరుద్యోగులను సృష్టిస్తున్నదని విమర్శించారు ప్రభుత్వము తలపెట్టిన 17 వ రాజ్యాంగ సవరణను గురించి ప్రస్తావిస్తూ యిది రైతాంగము మీద గొడ్డలిపెట్టనియు పరోక్షముగా రైతులపై సమిష్టి వ్యవసాయం ర

సహకార రంగంలో మరమగ్గాలను ప్రవేశపెట్టరాదని నిర్ణయం

అసెంబ్లీలో మంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, నవంబర్ 11

రాష్ట్రంలో చేనేత పారిశ్రామికుల ప్రాథమిక సహకార సంఘాలలో 56 లక్షల రూపాయలకుపైగా విలువగల చేనేత వస్త్రాల నిల్వలు పేరుకు పోయాయని పరిశ్రమల మంత్రి శ్రీ యస్.ఎన్. లక్ష్మీనరసయ్య నేడు అసెంబ్లీలో శ్రీయుతులు బి శ్రీరామమూర్తి శ్రీ కృష్ణ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ అన్నారు.

ఈ విధంగా పేరుకు పోయిన నిల్వలను అమ్మకం చేయడానికి రాష్ట్రంలో చేనేత పారిశ్రామికుల అపెక్స్ సహకార సంఘాలకు ప్రభుత్వం వ్యవస్థాగత రుణాలను మంజూరు చేస్తున్నదని అమ్మకాన్ని పెంపొందించే నిమిత్తం 40 కొత్త డిపోలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పథకాన్ని అమోదించినదని ఆయన అన్నారు.

2407 పవర్ మగ్గాలు

శ్రీ బి. శ్రీరామమూర్తి శ్రీ టి. కొండయ్య అడిగిన ప్రశ్నకుసమాధానం చెబుతూ, రాష్ట్రంలో మొత్తం 2407 పవర్ మగ్గాలున్నాయనీ, అన్నీ ప్రైవేట్ రంగంలోనే ఉన్నాయనీ సహకార రంగంలో ఒక్కటైనాలేదని మంత్రి వివరించారు.

చేనేత రంగంలో పవర్ మగ్గాలను ప్రవేశపెట్టే పథకంపై చర్చించి సలహా ఇవ్వవలసిందని ప్రభుత్వం కాప్రి చేనేత సలహా సంఘాన్ని కోరినదనీ, ఆ సంఘమే ఈ పథకాన్ని వ్యతిరేకించిందనీ ఆయన అన్నారు.

ఈ సంఘం సలహాను పురస్కరించుకొని, సహకారరంగంలోపవర్ మగ్గాలను ప్రవేశపెట్టడాన్ని ప్రోత్సహించరాదని ప్రభుత్వం నిర్ణయం గైకొన్నట్టు మంత్రి వివరించారు.

నాలుగున్నరలక్షల చేనేతమగ్గాలు

రాష్ట్రంలో సుమారు నాలుగున్నర లక్షల చేనేత మగ్గాలున్నాయనీ, వాటి ద్వారా గత సంవత్సరం 33 కోట్ల గజాల చేనేతవస్త్రాలు ఉత్పత్తిఅయినవనీ అందులో 25 శాతం ఇతర రాష్ట్రాలకు ఎగుమతిచేసారనీ శ్రీ అయ్యపురెడ్డి ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి వివరించారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ తెలంగాణా ప్రాంతంలో 90 శాతం, ఆంధ్రప్రాంతంలో 70 శాతం చేనేత మగ్గాలు సహకార రంగంలో ఉన్నాయనీ మంత్రి వివరించారు.

మరో సభ్యుని ప్రశ్నకు సమాధానం చెబుతూ 1961 62లో 69.16 లక్షలు, 1962 63లో 55 38 లక్షల రూపాయలు చేనేత పరిశ్రమాభివృద్ధికై రాష్ట్రంలో ఖర్చుచేయడం జరిగినట్టు మంత్రి అన్నారు.

నిర్మల్ సమితిలో వివిధ అభివృద్ధి పనులకు కేటాయింపులు

స్థాయిసంఘం సిఫార్సు

నిర్మల్, నవంబర్ 11

నిర్మల్ పంచాయతీ సమితిలో వ్యవసాయ పరికరాలు, మేలురకం విత్తనాలను కొనుగోలు చేయడానికి రు. 17వేలు పశుపోషణ క్రింద రు 12 వేలు ఎరువులు కొనుగోలు చేసుకోవడానికి రుణాల రూపంలో రు. 15 వేలు తక్కావి రుణాల క్రింద రు. 16 వేలు. చేపల పెంపకం క్రింద రు 3వేలు, ఇతర పరికరాలు కొనుగోలుకు వేయి రూపాయలూ కేటాయించాలని నిర్మల్ పంచాయతీ సమితి స్థాయి సంఘం నిర్ణయించింది.

భీమరెడ్డి అధ్యక్షతన ఈ నెల 5వ తేదీనజరిగిన సమావేశంలో ఈ తీర్మానాలను ఆమోదించారు.

కరీంనగర్ జిల్లా ఉన్ని సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం

కరీంనగర్, నవంబర్ 11

కరీంనగర్ జిల్లా ఉన్ని పారిశ్రామిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పి. ఆర్. శంకరయ్య అధ్యక్షతన సమావేశమైనది కరీంనగరం జిల్లా ఉన్ని పారిశ్రామిక సహకార అభివృద్ధి కి క్రింది వారిని మహా సంఘ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

శ్రీ యస్. రాజమల్లయ్య. శ్రీయస్ మల్లయ్య, శ్రీ వి. వీరేశం.

మద్రాసులో సభలు ఊరేగింపులపై నిషేధం

మద్రాసు, నవంబర్ 11 (పి. టి. ఐ)

మద్రాసు నగరంలో ఊరేగింపులు సభలు జరపరాదని నగరపోలీసు చట్టం, క్రింద పోలీసు కమిషనర్ నిషేధపుత్తరువులు జారీచేసారు.

రాజ్యాంగంలో 17వ అధ్యాయాన్ని తగులపెట్టడానికీ, నగరంలోని కేంద్ర ప్రభుత్వ ఆఫీసుల ముందు పికెటింగ్ జరపడానికి ద్రవిడ మున్నేట్ర కజగం గైకొన్న నిర్ణయం దృష్ట్యా ఈ ఉత్తరువులు జారీచేసారు

ఈ ఉత్తరువులు ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రినుండి నెలరోజులు అమలులో ఉంటాయి.

వేములవాడ బహుళార్థసాధక సహకారసంస్థ ఎన్నికలు

వేములవాడ, నవంబర్ 11

వేములవాడ బహుళార్థ సాధక సహకార సంస్థ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ ఎన్నికలలో ఈ క్రింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.

శ్రీ ఉపాధ్యాయుల బ్రహ్మానందం అధ్యక్షులు, శ్రీనందగిరి హరయ్య ఉపాధ్యక్షులు, శ్రీ బ్రహ్మన్నగారి నరహరి. కార్యదర్శి. సభ్యులు: శ్రీ పురాణం సాంబయ్య. శ్రీ గడ్డమీది రామయ్య. శ్రీ చంద్రగిరి సాంబయ్య. శ్రీరామాల ఆగయ్య.

కాంగ్రెస్ సేవాదళ్ జ్యోతి సదాశివపేటకు రాక

(ఆంధ్రభూమి విలేకరి)
సదాశివపేట, నవంబరు 11

స్వాతంత్ర్య జ్యోతితో సైకిళ్లపై దేశ పర్యటన జరుపుతున్న కాంగ్రెస్ సేవాదళ్ వాలంటీర్ల జట్టు సభ్యులు ఈ నెల 1వ తేదీ సాయంత్రం ఇక్కడికి చేరారు. స్థానిక మండల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు సేవాదళ్ వాలంటీర్ల జట్టుకు ఘనస్వాగతమిచ్చి ఊరేగింపుగా గ్రామంలోని సంగమేశ మందిరానికి తీసుకు వచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో జాతీయ సభ్యుడు శ్రీ రాజనరసింహా అతిథులకు స్వాగత చెప్పారు. శ్రీయుతులు యం. బాగారెడ్డి, యం. రాచయ్య జి. మల్లయ్య. సభలో ప్రసంగించారు. సేవాదళ్ సభ్యులు మర్నాడు ఉదయం నందికంచి గ్రామం మీదుగా హైదరాబాదుకు వెళ్లారు. నందికంచి గ్రామంలో స్థానిక సర్పంచ్ శ్రీ నరసింహారెడ్డి నాయకత్వాన గ్రామప్రజలు స్వాతంత్ర్య జ్యోతిని పూలమాలలతో అలంకరించారు.

ఆంధ్రాయూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షా ఫలితాలు

WALTAIR, Nov. 11.

The following is the provisional list of register numbers of successful candidates at the Matriculation Examination held by the Andhra University.

First Class: 301 1152 1413 1693 2198 2350 2516.
2633 36 41 54 2711 3089 3296 3561.
3630 69.
4082 84.
4324 44 57 4760 and 5063.

Second Class: 5 18 54 103 10 29 49 86.
201 03 11 25 31 32 35 78.
327 91.
518 38 40 48 57 77 94.
603 14 25 58 60 74.
743 58 73 79 80 82.
801 06 07 11 12 17 31 34 64 76.
905 32 45.
1016 38 77.
1105 29 38 49 51 58 67 76 82 93.
1222 74.
1301 19 26 72 73 86 96.
1405 25 28 33 59 70 96.
1521 82.
1600 67 69.
1707 51 53 58 73 78.
1804 17 81.
1920 66 75 85.
2020 27 40 42 62 74.
2211 13 18.
2316 36 90.
2421 80 95 98.
2534 47 68 87.
2632 34 55 60 71 76 88 96.
2703 13 30 47 82 93 94 97.
2822 34 88.
2947 49 60.
3003 36.
3103 54 90 97.
3207.
3303 30 31 36 48.
3499.
3510 20 26 32 41 57 60.
3602 40 86 98.
3752.
3835.
3906 32 38.
4001 15 17 25 28 35 36 44 52 53 56 57 61 91.
4102 53 94.
4205 11 35 53 61 76.
4304 14 25 27 33 40 62 75.
4404 09 10 13.
4503 09 11 22 25 57.
4608.
4700 28 43 64 95.
4804 21 31.
4942.
5094 and 5103.

Third Class: 1 2 4 9 12 14 16 19 24 28 29 30 33 36 37 40 42 53 65 75 78 89 90 94 97 101 02 09 12 16 23 26 31 35 37 38 40 41 43 44 45 46 47 55 61 63 65 66 67 69 70 71 81 87 91 93 94 95 96.
206 10 12 13 14 15 21 22 28 30 37 41 48 52 53 56 57 61 62 67 69 76 79 80 81.
302 13 41 43 45 50 52 53 59 64 68 71 72 74 75 79 80 81 83 87 88 94 98.
403 05 09 11 14 27-A 32 36 38 45 50 61 76 81 84 85.
504 05 23 25 26 28 29 30 33 39 42 43 44 45 46 54 64 68 75 76 82-A 86 91 95.
606 12 13 15 18 21 24 26 27 29 34 35 53 54 61 65 77 81 82 96 97 98.
700 05 08 09 10 11 19 20 23 26 34 37 38 39 41 45 47 49 52 53 59 60 61 65 68 75 77 85 88 90 92 97.
800 02 05 09 13 18 19 20 21 22 23 24 28 30 32 36 37 39 41 45 51 53 56 69 80 84 86 87 88 90 97 98.
900 10 12 21 22 30 36 41 43 52 55 56 58 59 70 77 78.
1002 12 15 17 18 21 24 39 45 46 52 54 55 63 66 70 72 73 74 75 76 78 80 82 83 85 90 98.
1107 20 23 26 27 31 32 41 42 56 68 74 75 83 87 94.
1203 04 05 06 10 11 15 18 19 20 28 35 39 42 50 52 54 55 60 66 79 88 91 93 94 99.
1304 10 21 25 28 39 41 42 43 43-A 45 52 57 58 60 64 71 94.
1401 06 07 09-A 10 11 15 19 38 51 55 58 60 63 69 74 78 79 84 92 98.
1506 11 16 20 26 40 45 46 47 49 51 80 86 90.
1601 10 11 16 17 18 20 28 30 32 36 41 42 43 44 45 54 55 56 60 70 74 76 79 82 84 91 94 95 97 99.
1703 06 08 09 18 21 25 27 28 32 33 35 37 39 40 45 47 48 49 54 57 59 62 64 66 79 87 90 92 93 96.
1812 13 15 20 23 25 26 29 30 31 34 37 40 41 47 48 57 59 60 63 65 67 68 69 70 73 79 83 85 87 90 96 97.
1911 12 14 18 19 24 25 26 30 31 37 41 42 44 48 49 51 58 60 64 67 70 71 94 97 98.
2000 02 08 14 18 21 23 33 35 47 52 54 67 76 78 79 82 86 88 90 93 94.
2104 06 19 29 34 35 42 43 53 54 60 65 72 77 79 81 86 89 93 95 96 97 99.
2208 12 14 17 19 24 29 33 35 43 44 45 50 51 55 57 66 68 72 74 76 83 86 89 95.
2302 09 21 22 27 28 43 45 46 47 48 49 51 52 64 65 66 67 70 71 72 81 86 87 93 96.
2400 01 09 14 16 22 26 29 30 32 38 48 49 53 55 56 58 65 70 71 76 77 85 87 90 93 96 97.
2501 04 06 07 08 13 14 18 19 25 27 32 35 39 40 44 49 50 53 54 55 56 57 58 59 61 63 64 65 70 78 83 84 86 89 90 91 97 98.
2601 03 05 06 12 21 25 27 30 38 43 47 48 50 52 53 58 61 63 65 69 70 74 75 77 79 81 82 89 90 94 98.
2700 01 02 05 06 07 09 16 19 20 21 22 24 33 35 37 39 40 41 42 44 49 55 70 71 72 76 78 83 86 95 98.
2801 02 07 08 14 15 16 17 20 23 25 29 37 39 40 46 47 50 57 70 77 78 79 80 82 86 90 92 93 99.
2903 12 24 27 28 35 42 44 59 66 79 88 90 97 98.
3004 07 11 13 14 21 23 28 30 33 35 37 49 60 62 66 72 73 74 76 78 83 84 90 94 95.
3102 09 13 15 20 21 22 23 24 25 26 29 30 32 33 35 36 37 38 44 48 66 67 73 75 77 86 87 88 98.
3204 05 15 16 28 36 38 43 44 47 57 76 80 86 88 91 92 93 97 98.
3302 04 07 13 15 18 21 23 24 27 32 33 34 41 42 43 49 50 52 54 60 63 64 66 68 72 85 86 87 88 89 90 91.
3413 17 18 20 21 25 31 34 36 41 44 57 59 73 74 77 88.
3503 08 12 13 30 35 37 48 53 86 48 51 55 71 74 76 84 93.
3600 10 12 14 15 16 21 24 27 28 57 66 89 91.
3706 17 18 22 27 37 47 49 54 78 80 97 99.
3803 12 14 15 34 36 38 62 70 79 90 97.
3900 04 07 13 15 18 19 20 21 26 34 36 40 47 48 54 57 58 60 61 72 73 76 94 95.
4003 05 08 09 13 18 20 21 30 31 41 45 50 58 64 65 68 79 83 85 86 89 90 97.
4103 08 09 10 13 16 24 25 27 31 51 55 58 59 60 64 65 67 71 74 76 79 84 85 86 92 93 96 98 99.
4201 06 07 09 10 13 14 17 18 19 25 26 27 30 31 33 43 44 45 52 56 64 65 78 81 83 94 99.
4305 06 15 18 20 23 26 30 39 41 42 48 49 53 58 61 64 70 79 80 81 82 87 90 91 97 98 99.
4401 02 08 12 15 18 20 22 30 33 33 38 41 43 44 46 48 49 50 56 61 66 69 73 78 79 83 84 87 88 98 99.
4502 10 14 16 17 19 20 21 24 27 36 41 42 45 50 56 70 72 73 73 80 81 83 86 92 94 97 99.
4600 01 02 10 13 14 21 29 30 33 41 43 45 47 52 55 56 57 59 63 66 68 69 70 73 77 79 81 82 83 86 89 98 99.
4702 05 07 18 19 22 24 27 30 31 32 33 37 39 41 45 48 54 68 71 72 76 77 79 81 82 83 85 86 90 92 98.
4800 05 07 08 09 11 13 15 16 18 19 22 24 28 44 45 48 49 53 54 58 62 65 71 76 78 81 85 90 92.
04 06 08 11 22 23 25 26 30 31 33 48 51 54 56 58 60 62 63 65 82 83 86 93 94 96 97.
5001 08 09 10 15 19 21 23 24 26 28 39 42 49 51 52 64 65 66 69 70 71 72 74 83 87 88 96 and 5100.

The results of the candidates with Register Nos. 185, 197, 833, 1173, 1360-A, 1668-A, 2239, 2606-A, 3094-A, 3551, 3839 and 3945 will be announced later.

The results of the candidates with Register Nos. 105 133 189 218 273-A 366 419 439 574 83 87 90 616 33 36 80 718 53 863 73 1051 1273 86 1383 1423 37 44 1615 66 98 1769 2149 61 90 2292 93 94 2314 41 76 2467-A 81 2610 56 57 2712 32 52 2889 2914 26 3163 3326 3464 84 3506 63 64 90 3636 3820 3984 85 4071 4190 4222 28 49 4767 4955 74 5018 and 5030 are withheld.

నందిగామలో సహకార వారోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)
నందిగామ, నవంబర్ 11

స్థానిక భారత్ టాకీస్‌లో ఈ నెల 4వ తేదీ ఉదయం జరిగిన విజయవాడ కోవరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్లు సమావేశానికి, ప్రాంతీయ సహకార సంస్థల అధ్యక్షుల సమావేశానికి శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య అధ్యక్షత వహించారు సమావేశాలకు ముదు, నందిగామలో అపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ అడుసుమల్లి సూర్యనారాయణరావు సహకార పతాకావిష్కరణ చేసారు.

సాయంత్రం జిల్లాపరిషత్ హైస్కూలు ఆవరణలో జరిగిన సహకార వారోత్సవ సభకు శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య అధ్యక్షత వహించారు సహకార సంస్థల జాయింట్ రిజిస్ట్రార్ జనాబ్ మహ్మద్ వజీరుద్దీన్ సభను ప్రారంభించారు రాష్ట్ర శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి.ఎస్ రాజు, శాసనసభ్యులు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం పేట బాసయ్య, శ్రీ కొలాసాని వెంకటేశ్వర్లు, శ్రీ పెదర్లు వెంకటసుబ్బయ్య. శ్రీ జి. భావన్నారాయణ, శ్రీ పి ముత్యాల నాయుడు, జనాబ్ మహ్మద్ ఖాసిం ప్రభృతులు సహకారోద్యమ చరిత్ర సహకార సంఘాల అవశ్యకత, మొదలైన వాటిని ప్రస్తావిస్తూ ప్రసంగించారు.

శ్రీ రేపాల బుచ్చిరామప్రోషి వందన సమర్పణచేసారు. ఉపన్యాసాల అనంతరం కుమారి సత్యవతి బృందం సభ్యులు లలిత సంగీత కచేరి జరిపారు. నందిగామ యువకమండలి సభ్యులు లంకెబిందెలు నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమాల అనంతరం సభకు హాజరైన అతిథులకు ఆహ్వానసంఘం విందుచేసింది.

కడుపల్లిలో పంచాయతీరాజ్

కడుపల్లి, నవంబర్ 11

నారాయణఖేడ్ తాలూకా కడుపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ, పంచాయతీరాజ్ దినోత్సవములు ఈనెల ఒకటవ తేదీన వైభవంగా జరిగాయి. ఉదయం 6 గంటలకు మాధ్యమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రభాతఫేరితో బయలుదేరారు. 7 గంటలకు పాఠశాలపైన, 7.30 గంటల పంచాయతీ కార్యాలయముపైన, 8 గంటలకు స్వచ్ఛంద సేవాదళము కార్యాలయముపైన జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

తహసీల్దారు సమావేశానికి అధ్యక్షత వహించారు. మాజీ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి, టి యాదగిరిరావు. శ్రీ యస్. నర్సయ్య ప్రసంగించారు.

విజయవాడ కాంగ్రెస్ కార్యకర్తల సభలో గోపాలరెడ్డి ప్రసంగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, నవంబరు 11

6వ మండల్ కాంగ్రెస్ ఆధ్వర్యాన నిన్న జరిగిన కార్యకర్తల ఇష్టాగోష్ఠి సమావేశంలో కేంద్ర మాజీమంత్రి శ్రీ విజయవాడ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్ వాదులలో అధికార వ్యామోహమేర్పడరాదనుకు విచారాన్ని వ్యక్తం చేసారు. క్రమశిక్షణ పాటించ వలసిందని సభికులకు విజ్ఞప్తి చేశారాయన. రామరాజ్య పథకాన్ని గురించి వివరిస్తూ కాంగ్రెస్ వాదులలో త్యాగశీలాన్ని పెంపొందింప చేయడమే ఈ పథకం లక్ష్యమై ఉన్నదని, ప్రజా స్వామ్య యుగంలో ఇది ఒక ప్రయోగాత్మకమైనదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

తెనాలిలో సహకార జయంత్యుత్సవం

తెనాలి, నవంబరు 11

గుంటూరుజిల్లా కోవరేటివు సెంట్రల్ బ్యాంకువారి ఆధ్వర్యమున అఖిలభారత సహకారజయంతి ఈనెల 7వ తేదీన జరిగినది. జయంతి ఉత్సవసభకు పలువురు సహకారసంఘముల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, తదితర పెద్దలు సహకార శాఖాధికారులు బ్యాంకు సిబ్బంది హాజరైనారు.

సభకు బ్యాంకు అధ్యక్షులు శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ అధ్యక్షత వహించారు. గుంటూరు సర్కిలు సహకార సంఘముల డిప్యూటి రిజిస్ట్రారు శ్రీ సి. వి. కృష్ణారెడ్డి సభను ప్రారంభిస్తూ సహకారోద్యమ విస్తరణావశ్యకతను గురించి ప్రణాళికలను గురించి విపులంగా వివరించారు;

బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ సి. నారాయణస్వామి ప్రసంగిస్తూ సహకారమే సమాజసేవనమని, జాతికి జీవకర్రయని సహకార ప్రణాళికలను విజయవంతంగా కొనసాగించులోనే జాతిభవిష్యత్తు ఆధారపడియున్నదని అధికారులు, అధికారులు వారి వారి శక్తివంచన లేకుండా నిస్వార్థముగా సహకారోద్యమాభివృద్ధికి కృషి చేయాలని ఉద్బోధించారు

అధ్యక్షులు శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ సహకారోద్యమములో జిల్లా బ్యాంకు పాత్రను వివరిస్తూ ప్రధాని నెహ్రూజీ త్రివర్ణదేశంలో తెలిపినట్లు ప్రస్తుత సమాజములో వున్న మానవత్వపు విలువలను యింకా యింకాధికంగా అభివృద్ధి చేసుకొని ఎట్టి సాధక బాధకములున్నప్పటికీ వాటి నధిగమించి, సహకార ప్రాధాన్యతను ఉపయోగము లను ప్రతివిషయమునకు విస్తరింపజేయుట ముఖ్యావసరమని మధ్య దళారుల జారి నుండి జాతిని తప్పించి, సహకారోద్యమ పంథాలో ఆర్థిక అభివృద్ధి చేకూర్చాలని అన్నారు

బ్యాంకు కార్యదర్శి శ్రీ బి. పాపారావు వందనసమర్పణ చేశారు.

నేలకొండపల్లిలో వాల్మీకి జయంత్యుత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)
నేలకొండపల్లి, నవంబరు 11

స్థానిక ఉన్నతపాఠశాల ఆవరణలో ఈనెల 2న జరిగిన వాల్మీకి జయంత్యుత్సవ సభకు శ్రీ పి. సూర్యనారాయణశాస్త్రి అధ్యక్షత వహించారు శ్రీ జి. కోదండరామశాస్త్రి సభను ప్రారంభిస్తూ వాల్మీకి రామాయణం ప్రాశస్త్యాన్ని పారాయణ మహిమను ప్రసావించారు.

శ్రీ ఆర్. రంగారావు సభలో ప్రసంగిస్తూ వాల్మీకి ప్రస్తావనపూర్వం 8500 సంవత్సరాలనాటి వాడన్న అభిప్రాయాన్ని త్రోసిరాజంటూ, బుద్ధుడే క్రీస్తుకు ప్రాచీనుడైనపుడు ఈ అభిప్రాయం ఆమోదకరమేలా అవుతుందన్నారు. వాల్మీకి కొన్ని యుగాల క్రిందటి వాడన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన శ్రీ వి. వి. రామారావు వాల్మీకి రామాయణంపై ప్రసంగిస్తూ వాల్మీకి ధర్మవీరుడైన శ్రీ రామచంద్రుని నాయకునిగా స్వీకరించి కావ్య రచన చేపడన్నారు. కావ్య వస్తువులోని ఔచిత్యత చరిత్ర చిత్రణలోని పవిత్రత మధుర గంభీర శైలి, ఆదర్శ పాత్రోన్నీలనం, చేత రామాయణం గీర్వాణభాషలోని సౌందర్యాన్నంతటిని ప్రతిబింబింప చేస్తోందన్నారు.

భారత విచారధారనంతటిని సమాహితం చేసుకొన్న విజ్ఞాన పర్యవ్యాంగా వాల్మీకి రామాయణం విలసిల్లడమేకాక ఆదికావ్యంగా నిలిచి ఉన్నదిన్నారు.

సభాధ్యక్షులు శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతిపట్ల స్వదేశీయులే నిర్లక్ష్యంగా వుండడం విచారకరమన్నారు. వి జ్ఞా న ఖని అయిన సంస్కృత భాషపట్ల ఆసక్తి పెంపొందించ కోవలసిందని విజ్ఞప్తి చేశారాయన. శ్రీ కె. రంగాచార్యులు వాల్మీకి రామాయణంలో కిష్కింధా కాండను గానంచేశారు.

మోమిన్‌పేటలో పంచాయతీరాజ్ దినోత్సవం

మోమిన్‌పేట, నవంబర్ 11

వికారాబాద్ తాలూకా మోమిన్‌పేట గ్రామములో చతుర్థ పంచాయతీరాజ్ దినోత్సవం ఈ నెల 1న జరిగినది ప్రభాతఫేరి తదుపరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. లాల్‌రెడ్డి రోడ్లు మురికి కాలువల నిర్మాణప్రారంభించారు గ్రామమునకు చెందిన మంచినీటి బావులు హైస్కూలు భవన నిర్మాణము పంచాయతీ సర్పంచ్ శ్రీ టి. భాజామియా మరియు విద్యాసంఘ అధ్యక్షులు శ్రీ యస్. కృష్ణయ్య ప్రారంభించారు. దాదాపు తొంబదివేల రూపాయలఖర్చులతో ప్రజాహిత కార్యములు ప్రారంభించబడెను. తర్వాత శ్రమదానము, విద్యార్థులఆటపాటలు బహిరంగసభజరిగినవి. ఆ రాత్రి సమాచార పౌరసంబంధ శాఖవారు సినిమా ప్రదర్శించారు.

నేలకొండపల్లి

నేలకొండపల్లి, నవంబర్ 11

ఈ నెల 1వ తేదీన స్థానికఉన్నతపాఠశాలలో పంచాయతీరాజ్ దినోత్సవం జరిగింది. ప్రాతఃకాలం 5 గంటలకు ప్రభాతఫేరి జరిగింది. 8 గంటలకుపతాకారోహణం చేసినతరువాత ఊరేగింపు జరిపారు గం 9.45కు బహిరంగ సమావేశ జరిగింది. శ్రీ కె. జగన్మోహనరావు అధ్యక్షత వహించారు పలువురు వక్తలు ప్రసంగించారు.

బెరుబారి సరిహద్దు సర్వేకు వ్యతిరేకంగా సత్యాగ్రహం

33 మంది అరెస్టు

కలకత్తా, నవంబర్ 11 (పి టి ఐ)

పశ్చిమ బెంగాల్ ఈశాన్య పాకిస్తాన్ సరిహద్దుపై ఉన్న బెరుబారి దక్షిణ పాంతం విభజన రేఖను విస్తరించేస్తున్న ఇండో-పాక్ అధికారుల సంయుక్త బృందంపై ఆవేశ పూరితులై రాళ్ళు రువ్విన ప్రదర్శకులను పోలీసులు చెదరగొట్టారు

ప్రదర్శకులలో 33 మందిని అరెస్టు చేసి జల్పాయ్‌గురి సెంట్రల్ జైలులో నిర్బంధించారు.

వందలాది మంది స్థానిక ప్రజలు సర్వే జరిగే ప్రదేశాలలో సత్యాగ్రహం చేయడంతో సంయుక్త అధికార బృందం తీవ్రవ్యతిరేకత వెదుర్కొనవలసివచ్చింది

సర్వే కార్యక్రమాన్ని నిరోధించడానికై ప్రదర్శకులు యత్నించారు.

ఛైర్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రూ 25 వేల బోనస్సు

రాష్ట్ర ఛైర్మన్ల మండలి సూచన

హైదరాబాద్, నవంబర్ 10 (పి.టి ఐ.)

మున్సిపల్ ఛైర్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న మున్సిపాలిటీలకు 25 వేల రూపాయలు బోనసు యివ్వమని రాష్ట్ర మున్సిపల్ ఛైర్మన్లమండలి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

ఏకగ్రీవ ఎన్నికలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో యీ సూచన చేశారు.

మున్సిపల్ హద్దులలో జాపులు తవ్వుకోవటానికి, భూమిని జాగువరచటానికి యిచ్చే ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ కౌన్సిల్ ద్వారా యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

శ్రీ యం. రామారావు, శ్రీ కె నరసింహారావు, మొదలైన వారిని తిరిగి ఎన్నుకున్నారు.

బొమ్మకల్ గ్రామంలో యువజనమండలి ఏర్పాటు

బొమ్మకల్, నవంబర్ 11

కరీంనగరం పంచాయతి సమితిలోని బొమ్మకల్ గ్రామంలో యువజన మండలి సమితి అధ్యక్షులు శ్రీ జి. గోపాల్‌రావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. గ్రామ పంచాయతి అధ్యక్షుడు శ్రీ టి చొక్కారావు ఉత్సవానికి అధ్యక్షత వహించారు. మండలికి కావలసిన సహాయాన్ని సమితి ఇస్తారని శ్రీ గోపాల్‌రావు హామీ ఇచ్చారు. గ్రామ పురోభివృద్ధికై యువజనులుచేపట్ట వలసినవనులు వివరించారు. అధ్యక్షులు వివరించారు. శ్రీ బి. ముత్యం యువజన ఐక్యత మరియు కార్యక్రమాలగూర్చి ఉపన్యసించారు. అధ్యక్షుల సమక్షమున యువజనమండలి సభ్యుడు ప్రమాణస్వీకారం చేసారు. దుర్నెడుగ్రామ బుర్రకథ జట్టు హరిశ్చంద్రోపాఖ్యానము అను బుర్రకథచెప్పారు. కార్యదర్శి వందన సమర్పణచేసారు.

బాలికలను వేధించిన ముగ్గురు వ్యక్తులకు జైలుశిక్ష

హైదరాబాద్, నవంబర్ 11 (ఎ. యస్. యస్.)

గత బుధవారంనాడు మునరమ్‌బాగ్ దగ్గర ఆడపిల్లల వెంటపడి వేధించారనే నేరంపై సాయిలు, నరసింగరావు, మహమ్మద్ హుస్సేన్ అనే ముగ్గురు వ్యక్తులకు, 3వ సిటీ మేజిస్ట్రేట్ శ్రీ యాదగిరిరావు నాలుగు రోజులు జైలు శిక్ష విధించారు.

ఈ ముగ్గురు వ్యక్తులను సయిదాబాద్ పోలీసులు అరెస్టుచేసి, కేసు దాఖలు చేశారు.

ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి, నవంబర్ 11

పంచాయతీ రాజ్యదినోత్సవ సందర్భంగా ఈ నెల ఒకటవ తేదీన ఎల్లారెడ్డి తాలూకాలోని లింగంపేట, అయిలాపురం గ్రామాలలో ఉదయం ప్రభాత్‌ఫేరి జరిగింది. శ్రీ టి బాలగౌడు అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో సమావేశం జరిగింది పంచాయతీ అధ్యక్షుడు పంచాయతీ కమిటి సభ్యులు, ప్రభుత్వోద్యోగులు, గ్రామప్రజలు సుమారు 1500 మంది శ్రమదానంలో పాల్గొని బస్ రోడ్డు నిర్మించారు. మధ్యాహ్నం శ్రీ టి. బాలగౌడు గృహములో సమావేశం జరిగింది.

విరవన ప్రదర్శనలో పలువురు స్త్రీలు కూడా పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో రిక్రియేషన్ క్లబ్

నేలకొండపల్లి, నవంబర్ 11

పంచాయతీరాజ్ దినోత్సవ పండగరోజులో అధికార అనధికార సభ్యుల రిక్రియేషన్ క్లబ్ ప్రారంభోత్సవం జరుపబడింది ఈ క్రిందిసభ్యులు కార్యనిర్వాహక వర్గంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ గోపాలరావు అధ్యక్షుడు, శ్రీ కె. జగన్మోహనరావు ఉపాధ్యక్షులు శ్రీ పి శంకర్‌రావు కార్యదర్శి, శ్రీ కె. వి యస్. శర్మ. సంయుక్త కార్యదర్శులు శ్రీ యస్.ఆర్. దేశముఖ్ శ్రీ బి కోశాధికారి.

కాంగ్రెస్ పటిష్ఠతకు అవిరళ కృషి

జెల్లంపల్లి సమావేశంలో కార్యకర్తలకు ఆర్థికమంత్రివిజ్ఞప్తి

జెల్లంపల్లి, నవంబర్ 11

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గత నెల 31వ ఇక్కడికి వచ్చి స్థానిక శాలరిపాలకవర్గంలో సంప్రదింపులు జరిపిన పిమ్మట పట్టణమండల కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ కె రాజశేఖరాచారి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి ఆయన వెంటవచ్చిన పి. సి సి కార్యదర్శి విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ కె వి. నరసింగరావులకు వివిధ సంస్థల తరపున సమావేశంలో సన్మానం జరిగింది.

జెల్లంపల్లి పట్టణ మండల కాంగ్రెస్ కమిటి తరపున సన్మానపత్రం. మెమొరాండాలను కమిటి కార్యదర్శి శ్రీ సి. వెంకయ్య ఆర్థిక మంత్రికి అందచేశారు.

రాష్ట్రమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమకు జరిపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ వృథామాటలతో కాలక్షేపం చేయడంకంటే

వాణిజ్య భూమి

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో ఉత్సాహకరధోరణి

హైదరాబాద్ నవంబరు 11

కొన్ని వాటాలకు వ్యాపారం విస్తరించడంతో హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి ఉత్సాహ కరమైన వాతావరణంతో ప్రారంభమైనది. సిక్ సిల్క్, ఆల్విన్ మెటల్స్ వాటాలలో స్పెక్యులేషన్ ధోరణి సాగింది. ముగింపు ధరలు కింది విధంగా ఉన్నాయి.

ఆర్థికసి:- ఆజంజాహీ 69-00 డి. వి. ఆర్ 73-00. యం. యసి. కె. 1-75 సిర్ సిల్క్ 10-56 ఉస్మాన్ సాహి 52-00 ఆల్విన్ మెటల్స్ 12-87 కన్సట్రక్షన్ 81-50. కెమికల్ ఫార్మసి 21-25 కెమికల్ ఫర్టిలైజర్స్ 10-00 బయో కెమికల్ 4 12 నిజాం సుగర్ 59.10 సిగరేణి 10-00. వజీర్ సుల్తాన్ 84-87 రోలర్ ఫ్లోర్ 3-31. హైదరాబాద్ హోటల్స్ 11-20. సిక్ పూర్ పేపర్ 15-00. తుంగభద్ర 9-19 అ స్సెంబ్లీ స్టాప్ సిమెంట్ 24.00.

ప్రభుత్వ సెక్యూరిటీలు: యస్ యస్ రైల్వే 5 శాతం 220-00, 6 శాతం 224.00, నిజామ్ సుగర్ 05 శాతం 25-00, 5 శాతం 19-00. సిర్ పూర్ పేపర్ 6 శాతం 80-55, సిర్ సిల్క్ 6 శాతం 92-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 95-55.

ప్రభుత్వ సెక్యూరిటీలు: యస్. జి. పి. నోట్స్ రెండున్నర శాతం 84-00.

మదరాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

మదరాస్:- వాయిదా ధరలు:- దక్కన్ షుగర్స్ 12-55 బ్లూమౌంటెన్స్ 2 67, కొచ్చిన్ మలబార్స్ 6-20, కన్సాలిడేటెడ్ కాఫి 22-25, బొస్టర్ లాన్ వ్యాలీ 4-65. పెరియకరమలై 3-46, లక్ష్మి 135-50, మదుర 34 00 సౌత్ ఇండియా విస్కోస్ 148-50, ట్రావెన్కూర్ రేయాన్స్ 37.60, అల్యూమినియం ఇండస్ట్రీస్ 19-75, ఆశోక్ లేలాండ్స్ 7-47 దాల్మియా సిమెంట్స్ 13-10, ఇండియా సిమెంట్స్ 5-75 మెట్టూర్ కెమికల్స్ 13-30.

రొక్కం ధరలు:- సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ 4 1/2 శాతం రుణాలు (1966) 100, 4 1/4 శాతం (1986) 100 మదరాస్ ప్రభుత్వ రుణాలు. 4 1/4 శాతం (1972) 98-77. 4 1/2 శాతం (1974) 98-85.

షేర్లు:- ఇండియన్ 167-50, ఇండియన్ ఓవరసీస్ 158-00 పంజాబ్ నేషనల్ 19.37.

షుగర్స్:- ఆంధ్ర 17-37 కాసేరి 112-00 ఇ.ఇండి 37-67. కె. సి. సి 28-90.

రబ్బర్:- కైలాస్ 6-28, మలన్కరా 15-02. రాజగిరి 13-60 కైమటం 38-75.

రబ్బర్ టీ: టి. ఆర్. మరియు టి 9-95.

తేయాకు:- దేవపోలా 24-60 హెయిలీ బురియా 12-40. హైలాండ్ 15-62. నాన్చన్ 28-80.

పార్క్ హైడ్ 27-60, పీర్ మేడ్ 20-55 యునైటెడ్ నీలగిరి 23 80.

తేయాకు-కాఫి: కెన్యా కాఫీ 4.60 కోటగిరి 5.80, వాటర్ ఫాల్ 2-62 కాఫిలాండ్ 14-60. రాజేంద్ర 10 42

వస్త్రాలు మిల్లులు: కెంగుటూరు ఉలెన్స్ 283-50, ఇంగ్లాండ్ 278-00 కోయంబత్తూర్ కాటన్ 169, కోయంబత్తూర్ వయనీర్ 258-50, ధనలక్ష్మి 216.00, మెట్టూరు 298-00 ప్రీమియర్ 481.00 రాజలక్ష్మి 87-00 వసంత 276-00, వెంకటేశ 150.

సిమెంటు:- ఎరిస్సా 15-56.

కెమికల్స్:- ఫార్బ్స్ 6-43, ట్రావెన్కూర్ కెమికల్స్ 17-62.

రవాణా: - స్టాండర్డు మోటార్స్ 10-58, టి. వి. ఇన్వెస్ట్ మెంట్స్ 228-00, మద్రాస్ రబ్బర్ 15-12.

తడితర వాటాలు:- బిన్నీ 288-00, కార్పొరండమ్ 183-50.

మదరాస్ రబ్బర్ 15-12. ప్యాపీస్ కన్స్టెడనరి 3-37 ట్యాపిస్ 134-00 కెస్టుటూల్స్ 147-00 యునైటెడ్ బ్రెవరీస్ 33-25 వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 235 00

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి నేటి ముగింపు ధరలు కింది విధంగా ఉన్నాయి:

థర్డ్ యర్డ్ సెక్యూరిటీలు బిల్లా 34-12 డబ్లు పి రబ్బర్ 39-37 ఇస్టర్న్ 42-87. హిరా 19 31. హిందీ మోటార్స్ 19 97 ఇండియన్ అల్యూమినియం 39 62 ఇండియన్ కేబుల్ 40-75 ఇండియన్ కాపర్ 3-67. ఇండియన్ బ్రదర్ 25-38 జె. కాటన్ 13.21 శ్రీ గోపాల్ 26-50 కోహినూర్ 28-37 ఓరియంట్ పేపర్ 40-55 ఒరిస్సా సిమెంట్ 15 62. రోహతాస్ 14-12 టెక్స్టైల్ మిషినరి 28-40.

కాస్ట్ థర్డ్ సెక్యూరిటీలు:- మూడు శాతం ప్రభుత్వ కాగితం 68/- మూడు శాతం రుణం (1966) 65 55 4 శాతం రుణం (1969) 69-55 4 శాతం రుణం (1972) 99-40 4 శాతం బిరిప్పా రుణం (1969) 98-25.

బ్యాంకులు:- పంజాబ్ నేషనల్ 19 25.

రైల్వే: డెహరీరోహతాస్ 18 12

కమిటీలు:- కాశీ 20-12 కాన్పూర్ 7-75. ఎల్టిన్ 23-37. కైత్రి 17/- న్యూ విక్టోరియా 1-62

బొగ్గు:- అమాల్గ మెటెడ్ 26/- బెంగాల్ 270/- భాల్గోరా 4 81, భారత 3-62 సెంట్రల్ ఇండియా 10-19. ఈస్ట్ ఇండియా 30-62. పెలన్ వ్యాలీ 18-31. వెస్టర్న్ బెంగాల్ 8-94.

జనవసారా:- బర్ వాగోర్ 229/- బెల్టా 171/- గ్వాలియర్ 14-37 గోవర్ధన్ పాలా 15-57 ఇండియా 16-62 కమర్ హాట్టి 201-00 కంకనారా 147/- కిన్నిసన్ 148-00 నెల్లిమర్ల 12-37 న్యూ సెంట్రల్ 15.19 యూనియన్ 169-00.

ఇంజనీరింగు:— భారత్ బాల్ బేరింగ్ 14-87 బ్రిటానియా 10 62 బినానీ మెటల్ 11-62 బర్నా 700.00 కలకత్తా స్టీల్ 14-12 బాల్మియా బరన్ 11-81. హిందుస్థాన్ 10-50, హుగ్లి డాకింగ్ 102-00 నాట్ బరన్ 6/— వెల్మన్ ఇన్ స్ట్రాం డిసెంట్ 8-19 తదితర వాటాలు:— మెటల్ కార్పొరేషన్ 8-62 సోప్ వ్యాలీ 4—94 అల్కలీ 36—00 కలకత్తా ఎలక్ట్రిక్ 14—53 యు. పి. ఎలక్ట్రిక్ 150-00 కన్ కార్డ్ ఆఫ్ ఇండియా 11-26. రుబీ బనరల్ 10-87. అస్సామ్ హార్డ్ బోర్డు 50-06, ఏబిలో బ్రదర్స్ 26-12, ఏషియాటిక్ ఆక్సిజన్ 13-87. అట్లాస్ మినియం కార్పొరేషన్ 17-75, అసోసియేటెడ్ బ్యాటరీ 30-25, భారత అల్యూమినియం కార్పొరేషన్ 17-75 అసోసియేటెడ్ బ్యాటరీ 30-25, భారత నిధి 7-00, బ్రిటానియా బిస్కెట్స్ 42-50, బి. జి. సి. 8-62, బ్రిటిష్ పెయింట్స్ 22-62, కలకత్తా ట్రామ్స్ 11-19, పాల్ లోమన్ 14-00, హిందాల్ 4—19, డయర్ మీకిన్ 34-00 మీస్ ఆంగ్లియా ప్లాస్టిక్ 9-81, జనరల్ స్టీల్స్ 9-91, హిందూ గ్యాస్ 25-6 హిందూ అల్యూమినియం 14-81 గుడ్ ఇయర్ 38—37, ఇండియల్ టుబాకో 10—25, ఇండియన్ అక్సిజన్ 29-00 ఇండియన్ టూల్ అండ్ స్టీల్ 12-56. ఇస్పాన్ హూల్డన్ 16-56 జార్డిన్ హాండర్సన్ 79-50 జెస్టిటి 18-62. సేషనల్ ఇన్సులేటెడ్ కేబుల్ 26-75. సేషనల్ రబ్బర్ 13-00, జె. కె. సింథటిక్ 12-62, సేషనల్ లోకో 12-62 ఫిలిప్స్ ఇండియా 30-75, సాహాలెస్ 16-81, ట్యాటిస్ ఇండియా 131—75, సిర్ సిల్క్ 10-50, యూనివర్సల్ కేబుల్ 12—75, యూనియన్ కార్బైడ్ 48-31, బలార్ పూర్ 18.61, ఇండియా పేపర్ పల్ప్ 19-81, బెంగాల్ 30-19, స్ట్రాప్రాడక్ట్ 11-06, స్టార్ 9-12, బెంగాల్ (న్యూ) 23 37, సిర్ పూర్ 14-61, టిటాఘర్ 17-81, ఇండియా స్టీమ్ షిప్ 8-44, పోర్ట్ 15-06.

షుగర్స్:- కాన్పూర్ 9-75, సమస్తీపూర్ 5-81.

తేయాకు:- డ్యారస్ 155-00, ధుసేరి 12-00, మార్గరేట్ హోప్ 13.50, రూపెజెరా 11-00, మెథోని 17—37, టైరూన్ 31—00. హసిమారా 13—81, టైడర్ 26—06.

ప్రివిలెన్స్ వాటాలు:- బుర్రకూర్ 102-00, హేస్టింగ్ 98, బాల్మియా 8—03, డన్లప్ రబ్బర్ 108—50. హిందూ స్టైఫోర్డ్ 99—00, జార్డిన్ హాండర్సన్ 55-00, లోహా కాస్ 54—00, స్టార్ పేపర్ 61 1/2 శాతం 6 ఓరియంట్ పేపర్ 63—00 లిండియా టి 60-00, ఇండియన్ బరన్ 81—50 టెక్స్టైల్ మిషినరి 61 1/4 శాతం 101—00

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం బాగా సాగింది, ముగింపు ధరలు కింది విధంగా ఉన్నాయి:

టాటా ఆర్డినరీ 148-60 ఇండియన్ బరన్ 25-30, సెంచురీ 676. స్టాండర్డ్ 868. లోహా స్టీల్ 336—69 బొంబాయి డైయింగ్స్ 66-00 టాటా లోకో మోటివ్స్ 295-00. సేషనల్ రేయాన్స్ 401-50. సింథియాన్ 15-12. ఏ. సి సి. 154-75. టాటా కెమికల్స్ 17-94, హిందుస్థాన్ మోటార్స్ 19 - 84. సెక్యూరిటీల ధరలు యథాతథంగా ఉన్నాయి.

పత్తి:— 10 వేల బేళ్ళ వ్యాపారం జరిగింది. ఐ. సి. సి మొగలాయి జరీలా 707-50 తో ప్రారంభమై 707-75 తో ముగిసింది.

నూనెగింజలు:— ఆముదాలు జనవరి 215-50 తో ప్రారంభమై 214-12 తో ముగిసింది నూనెపిట్టు (జనవరి) ముగింపు ధర 879.

అవిసెలు (నూర్చి) వనిపిట్టులు (జనవరి) పరుగున 86-31, 96-75కు పచ్చి నిలిచాయి.

హైదరాబాద్ లో వేరుశనగ నూనె వాయిదా ముగింపు ధరలు కిందివిధంగా ఉన్నాయి.

డిసెంబరు. వ్యాపారం జరగలేదు.

ఫిబ్రవరి 16—78 ప్రారంభం 16-80 గరిష్ఠం ముగింపు ధర 16-76.

పిట్టు. వ్యాపారం జరగలేదు.

రెడి ధరలు:— ఆముదాలు 60-00. ఆముదం. 13—00. వేరుశెనగ 68—00 వేరుశెనగనూనె 16-66. పిట్టు 24-60.

బొంబాయి మార్కెట్

సోమవారం 11-11-63

బులియన్ వెండి	236—00
రాగిముక్క	685—00
సీసం	225—00
తగరం	330—00
పుదీన	96—00
పాదరసం	2250
కర్పూరం	29—00
లవంగాలు	280—00

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దది	43—50
నిజాం	44—00
కోరమాండల్ రెడి	45—00

నూనెగింజలు (వాయిదా)

అవిసె పెద్దవి	37—60
చిన్నవి	36—00
ఆముదాలు (మద్రాసు)	32—75
" పెద్దవి	32—00
వేరుసెనగ నూనె రెడి	17—50
అవిసెనూనె	15—25
ఆముదం (మొదటిరకం)	15—60
" (రెండవరకం)	13—75
మిర్యాలు	156—00
కొబ్బరి నూనె	29—25

మహారాష్ట్ర ఉద్యోగ సాధిక పథకంక్రింద ఏర్పాటైన స్టాల్ పోటీలో గెలుపొందిన వారికి రాష్ట్రమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు బహుమతులను ప్రదానం చేసినప్పటి దృశ్యం. చిత్రంలో కూడా పక్కనున్నారు శ్రీమతి రోడామిస్త్రీని, పథకం కార్యదర్శి శ్రీమతి పి. సందా ప్రభృతులు కూడా ఉన్నారు, ప్రక్క చిత్రంలో మంత్రి పథకం నిర్వహకులను చూడవచ్చు.

ఇండియాపై పాక్ వార్తాసంస్థ దుష్ప్రచారం

పూంచ్ ప్రాంతంలో "మరో దురాక్రమణ" చర్య జరిపినట్టు ఆరోపణ

కరాచీ, నవంబర్ 11 (పి. టి. ఐ.)

కాశ్మీర్ లోని పూంచ్ ప్రాంతంలో యుద్ధవిరమణ రేఖ వద్ద భారత సేనలు "మరో దురాక్రమణ చర్య" జరిపినట్టుగా ఆరోపిస్తూ పాకిస్తాన్ సోవియెట్ ప్రెస్ వార్తా సంస్థ నేడు పథకాన్ని జారీచేసింది. ఈ "దురాక్రమణ" చర్య ఛార్ పోట్ వద్ద సంభవించిన సంఘటన వంటిదే అని "ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వ అధికార ప్రతినిధి అన్నట్టుగా ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

"ఆజాద్ కాశ్మీర్" కు చెందిన పోలీసు గ్రామ ప్రజలను శ్రీనగర్ లోనికిలుబోమ్మ ప్రభుత్వాధికారానికి తల ఒగ్గడమో లేక ఇళ్ళువదలి వెళ్ళడమో చేయాలి అని భారత సేనలు బెదరించినట్టు" ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

"భారత దురాక్రమణ దారులను ప్రతిఘటించవలసిందిగా ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం తమ పోలీసు బలగానికి ఆదేశం ఇచ్చినట్టు" అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

ప్లానింగ్ కార్యదర్శుల సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 11

రాష్ట్రాలలో ప్రణాళికా ప్రగతి మదింపును గురించి ఏర్పాట్లను, దానికి సంబంధించిన శాఖలను పటిష్టం చేయడాన్ని గురించి ప్లానింగ్ శాఖల కార్యదర్శులు నేడు చర్చించారు.

విజ్ఞానరంగంలో సాహసోపేత కృషి అవసరం

ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబర్ 11 (పి.టి.ఐ)

సాహసవంతమైన వైఖరిని అలవరచుకోవాలనీ, రోదసీ యాత్ర చేయడం వరకూ పురోగమించిన వైజ్ఞానిక శాస్త్రాన్ని అధ్యయనం చేయాలనీ, దేశంలో సమైక్యతాభావానికి అవరోధంగా నిలచిన అడ్డుగోడలను ఛేదించడంలో తోడ్పడాలనీ యువజనులకు ప్రధాని నెహ్రూ నేడు విజ్ఞప్తి చేసారు.

కుల, మత, ప్రాంతీయ సంకుచితత్వాలతో భారత ప్రజలు ప్రత్యేకవర్గాలుగా విడిపోయారనీ, ఇదే దేశంలోని దుర్గతిని దేశపురోగతికి ఇటువంటి మనస్తత్వయనికి మించిన అవరోధం మరొకటి లేదనీ ఆయన అన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయ ఎనిమిదవ యువజనోత్సవాలను ప్రారంభిస్తూ ప్రధాని పై విధంగా అన్నారు.

ప్రస్తుతం భారత దేశంలో వర్ధిల్లుతున్న ముగ్గురు సోవియెట్ రోదసీ యాత్రికులు కూడా ప్రధానితోపాటు వేదికపై ఆసీనులై ఉన్నారు.

ప్రపంచం నేడు త్వరితగతిన మార్పు చెందుతున్నదనీ, ఈ మార్పునకు సోవియెట్ అధికులే ప్రతినిధులనీ ప్రధాని అన్నారు.

ఈ ఉత్సవము జరుగుతున్న ఆరు బయలు థియేటరు ఆవరణలకు చేరగానే ప్రధానికీ, సోవియట్ రోదసీ యాత్రికులకూ వేలాది యువజనులు ఘనస్వాగతమిచ్చారు. సువిశాలమైన ఈ థియేటరులోకి వాలెంతినా తెరష్కోవా తొలుత ప్రవేశించారు

ప్రధాని నెహ్రూ కనుపించగానే "చాచా నెహ్రూ జిందాబాద్" అనే నినాదాలతో ఆ ప్రదేశం ప్రతిధ్వనించింది.

ఈ సందర్భంలో ఏమి చెప్పాలో తమకు తోచడం లేదనీ, ఏదో కానీవు ముచ్చటించి ఈ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేస్తానని ప్రధాని అన్నారు.

వైమానికయుగ ఆరంభంలో విద్యార్థి దశలో జర్మనీ వెళ్ళానని, అక్కడ విమానాల విహార ప్రదర్శనను తిలకించానని, ఆనాడు ఆ చిన్న ప్రదర్శనలే తమకు ఉత్తేజం కలిగించాయనీ, అటువంటిది ఈ నాడు రోదసీ యాత్రికులే ఈ వేదికపై ఉన్నారని ఆయన అన్నారు.

ఈ ఉత్సవాలవల్లమంచి ప్రయోజనం వనకూడుతుందని ఒకటి లేక రెండు సంవత్సరాలు ఈ ఉత్సవాలను జరపక పోవడంవల్ల తమకు విచారం కలిగినదని ఆయన అన్నారు.

దేశంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన యువతి యువకులు ఇక్కడ సమావేశం కావడంవల్ల జాతీయ సమైక్యత సాధనకు తమ ఉత్సవం దోహదకారిఅని ఆయన అన్నారు.

"మనదేశ గతచరిత్రలో రెండు అంశాలు ఉన్నాయి. కళా, సాహిత్యం. మతం మొదలైనవి అభివృద్ధి చెంది గర్వకారణమైనది ఒకవైపే, జలహీనతలతో కూడిన అవమాన కరమైనది "మరోకటి" అని ఆయన అన్నారు.

దూరదేశాలకు బౌద్ధమతం ప్రచారం కావటం భారతీయుల విదేశ యాత్రల వల్ల దేశ గౌరవ ప్రతిష్ఠలు పెరిగాయని ఆయన అన్నారు. కాని సముద్రయానం చేసి మరో దేశం వెళ్ళడం మహాపాపమని ఆ తరువాత వచ్చిన భావం మానసిక స్తబ్ధతకు కారణమని ఆయన అన్నారు.

భారత సేనలను వివిధంగా ఎక్కడ ఉంచాలనేది సైనిక ప్రాధాన్యం తదితర అంశాల దృష్ట్యా సైన్యాధికారులు నిర్ణయించుకోవలసినదని ఆయన అన్నారు.

కొలంబో ప్రతిపాదనల దృష్ట్యా భారత సేనలు మక్ మహాన్ రేఖదాకా వెళ్ళవచ్చునని, అవి ఎక్కడ ఏవిధంగా సేనలను నిలపాలనేది సైన్యాధికారులు నిర్ణయించుకోవలసినవిషయమని ప్రధాని నెహ్రూ గత ఫిబ్రవరి 25న లోక్ సభలో ప్రకటించారు.

పరంగల్ మునిసిపల్ చైర్మన్‌కు 22 మంది కౌన్సిలర్ల నోటీసు

ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని అభ్యర్థన

వరంగల్, నవంబర్ 11

వరంగల్ మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ 21 మంది కౌన్సిలర్లు చైర్మన్ శ్రీ పి. ఉమారెడ్డికి నోటీసు అందజేశారని మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ. దామోదరరావు నేడు పత్రికా విలేఖరులకు తెలిపారు.

నియామకాల నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక సంఘాన్ని రద్దుచేయాలని కోరుతూ 21 మంది కౌన్సిలర్లు ఇటీవల హనుమకొండలో సమావేశమై తీర్మానించారు.

మునిసిపల్ అధికారులు నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమంలో నిమగ్నులై ఉన్నారు.

మక్ మహాన్ రేఖవరకు సేనలు పంపబోమని చైనాకు హామీఇవ్వలేదు

పత్రికా వార్తలపై భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, నవంబర్ 11 (పి.టి.ఐ.)

ఈశాన్య సరిహద్దుప్రాంతంలో మక్ మహాన్ రేఖవరకు సేనలను తరలించే సంకల్పం తనకు లేదని ఇండియా చైనా ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్టుగా నేడు కొన్ని పత్రికలతో ప్రచురితమైన వార్తలను విదేశాంగశాఖ అధికార ప్రతినిధి నేడిక్కడ ఖండించారు.

నేఫాలో సేనల సంచలనం విషయములో ఎట్టి ఆందోళనను అంగీకరించక పోయినా మక్ రేఖ దాకా సేనలను పంపాలనే సంకల్పం తమకులేదని భారత ప్రభుత్వం సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో ద్వారా చైనా ప్రభుత్వానికి హామీ నిచ్చినట్టుగా పత్రికలలో నేడు ఉదయం ప్రచురితమైన వార్తలపై వ్యాఖ్యానిస్తూ అధికార ప్రతినిధి "ఈ రకమైన వైఖరిలో ఎవరికీ ఎట్టి సందేహాన్ని పంపడం జరగలేదు" అని అన్నారు.

ఉభయదేశాల ప్రభుత్వాలు యుద్ధ విరమణరేఖగా అంగీకరించిన అధినస్థాంతర్వేదిపరకు ఏ స్థలానికైనా ఇండియా తన సేనలను పంపవచ్చునని కొలంబో ప్రతిపాదనలు పేర్కొంటున్నాయని అధికార ప్రతినిధి అన్నారు.

భారత సేనలను ఏవిధంగా ఎక్కడ ఉంచాలనేది సైనిక ప్రాధాన్యం తదితర అంశాల దృష్ట్యా సైన్యాధికారులు నిర్ణయించుకోవలసినదని ఆయన అన్నారు.

కొలంబో ప్రతిపాదనల దృష్ట్యా భారత సేనలు మక్ మహాన్ రేఖదాకా వెళ్ళవచ్చునని, అవి ఎక్కడ ఏవిధంగా సేనలను నిలపాలనేది సైన్యాధికారులు నిర్ణయించుకోవలసినవిషయమని ప్రధాని నెహ్రూ గత ఫిబ్రవరి 25న లోక్ సభలో ప్రకటించారు.

డీలక్స్ బస్సు ప్రమాదం

(1వ పేజీ తరువాయి)

ఎ పి ఇడ 911 నంబర్ కల డీలక్స్ బస్ అదిలాబాద్ నుండి నగరానికి వస్తూ ఆగి ఉన్న ఈ లారీని వెనుక భాగంలో ఢీకొని సుమారు 60 అడుగుల దూరం వరకు నెట్టుకువెళ్ళి ఆగింది. ఆలారీ బస్తాలతో నిండి ఉన్నది.

బస్సు ముందుభాగం పూర్తిగా దెబ్బతిన్నది. తలుపు తెరవడానికి వీలు లేకుండా దెబ్బ పోవడంతో ప్రయాణికులు డ్రైవర్ సీట్ వెనుకగా ఉన్న ప్రత్యేక ద్వారం గుండా బయటికి రావలసి వచ్చింది.

గాయపడినవారిలో ఒక స్త్రీతోసహా ముగ్గురు బస్సులోనే చిక్కుపడిపోయారు ఎంతో కష్టంగా వారిని వెలుపలికి తియడానికి సుమారు రెండుగంటలసేపు పట్టింది. ప్రమాదస్థలానికి వెనువెంటనే చేరుకొన్న ఆంధ్రభూమి విలేకరులిద్దరూ కూడా, బస్సులో చిక్కుపడినవారిని వెలుపలికి తియడంలో తోడ్పడ్డారు.

ఆమీదట రోడ్ రవాణా కార్పొరేషన్ అధికారులు ప్రమాదస్థలానికి వచ్చి గాయపడినవారిని వేరేబస్సులో గాంధీ హాస్పిటల్ కు తీసుకువచ్చారు.

బస్సులో ప్రయాణం చేస్తున్న వారి సంఖ్యసుమారు 35 అనికొందరు ప్రయాణీకులు అన్నారు.అయినా ప్రయాణీకుల సంఖ్యనిర్ధారణ కాలేదు.

బస్ కండక్టర్ ఏమీ చెప్పలేక పోయాడు. డ్రైవర్ కు స్పృహలేదు వారికుటుంబీకులు కాక, ఈ దిగువవారు గాయపడ్డారు:—డి. మధుసూదనరావు (అగ్రికల్చరల్ అసిస్టెంట్). లక్ష్మీకాంతరావు (అడ్వకేట్ ఆదిలాబాదు), మహమ్మద్ అబ్దుల్ గఫూర్ ఖాన్, మహమ్మద్ బర్హాన్, జి. హనుమానులు, పి. పాండురంగ, మదన్ మోహన్ వారి (యు డి.సి కన్సాలిడేషన్ డిపార్ట్ మెంట్ నిర్మల్), వి. రామయ్య.

వృద్ధురాలు ఒకరుగాయపడ్డారు.ఆమె తన పేరు తెలుపలేదు.

విద్యా మంత్రుల సమావేశం:

సెకండరీవిద్యాభ్యాసం కాలపరిమితిపై అభిప్రాయ భేదాలు

న్యూఢిల్లీ, నవంబర్ 11

సెకండరీ విద్యా కాలపరిమితి నిర్ణయం విషయంలో ఒక అంగీకారం కుదరని కారణంగా రాష్ట్రవిద్యామంత్రుల వైస్ ఛాన్సిలర్ల సమావేశంలో నేడు ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ విషయంలో ఒక అంగీకారాన్ని సాధించడానికి రేపు తిరిగి విద్యామంత్రులూ, వైస్ ఛాన్సిలర్ల సమావేశం జరుపుతారు.

డిగ్రీకోర్సులో ప్రవేశించడానికి అన్నారు.

సమైక్యతాభావంతో వర్తించాలని ఎలుపర్యాయాలు విజ్ఞప్తి చేసినప్పటికీ మధ్యమధ్య విచ్ఛిన్నకర ధోరణులు తలెత్తుతూనే ఉన్నాయని విచార సూచక స్వరంతో ఆయన అన్నారు. అల్ప విభేదాలను విస్మరించని వడంలో పురోగమించాలనని ఆయన హెచ్చరించారు.

దేశావధాలనే అధిగమిస్తున్న యుగంలో మనం ఉన్నామనీ, రోదసీ యాత్రలు చేస్తున్న నేటి తరుణంలో కాలానుగుణంగా వర్తించడం. నేర్చుకోకపోతే మన తెలివి తేటలు, శక్తి అన్నీ వృథా అవుతాయని ఆయన అన్నారు.

ప్రాంతీయ విభేదాలను విస్మరించి దేశసేవ చేయగలరని తాము ఆశాంక్షిస్తున్నామని ప్రధాని అన్నారు.

విద్యార్థుల సంగీత నృత్య ప్రదర్శనలను ప్రధాని సోవియట్ రోదసీ యాత్రికులూ తిలకించారు.

హైకోర్టు అడిషనల్ జడ్జిగా శ్రీఎఫ్.వెంకటేశం నియామకం

న్యూఢిల్లీ, నవంబర్ 11 (పి. టి. ఐ)

రాష్ట్రపతి శ్రీ ఎఫ్ వెంకటేశంను 1963 నవంబర్ నుండి రెండేళ్ల వరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడిషనల్ జడ్జిగా నియమించినట్టు కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రకటన తెలుపుతున్నది.

బ్రిటన్‌లో పోటీ కమ్యూనిస్టు పార్టీ ఏర్పడే సూచన

లండన్, నవంబర్ 11 (పిఐ)

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో తలెత్తిన సైద్ధాంతిక వివాదం ప్రభావం బ్రిటిష్ కమ్యూనిస్ట్ పార్టీలో ప్రతిబింబిస్తున్నది.

పార్టీ స్థానిక శాఖలకు ప్రతినిధులని చెప్పుకొంటూ దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 14 మంది బ్రిటిష్ కమ్యూనిస్టులు పార్టీ జాతీయకార్యవైఖరిని ఖండిస్తు ప్రకటన చేసారు. కృశ్చేవ్ "రివిజనిస్టు" ధోరణిని విమర్శిస్తు చైనీస్ కమ్యూనిస్టూ పార్టీని నిందించడాన్ని ఖండిస్తూ ఈ 11 మంది ప్రకటన చేసారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి గల్లాఘర్ మ ప్రముఖ నాయకుడు పామీదత్ మ ఈ ప్రకటనలో నిశితంగా విమర్శించారు.

లేబర్ పార్టీలో పరివర్తనాన్ని సాధించి తద్వారా ఎన్నికలలో గెలుపొంది చట్టనిమ్మతమైన మార్గాలలో విప్లవసాధన ఖరగాలనడం మార్క్సిలిజం లెనినిజానికి పూర్తిగావిరుద్ధమని ఈ ప్రకటన విమర్శించింది. బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టి సభ్యత్వం 35000.

ప్రకటన

శ్రీ సయ్యద్ మహమద్, తండ్రి సయ్యద్ అహమద్, దెవిడిదిల్ జార్ అలీవాహ్ [వంజేపా ఎమిట] నివాసులు, తపేలా మఉమియా [దబీర్ పుర] హైదరాబాదులోనున్న 8902 చదరపు గజాల ఖాళీ స్థలం ప్రజావసరాలకై హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు విక్రయించదానికి ఒక ఒప్పందం చేసుకున్నారు.

పదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన హక్కులైనా వున్నట్లయితే వాటిని వ్రాత పూర్వకంగా దిగువ సంతకం చేసిన వారికి ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 14 రోజుల లోగా తెలియజేయాలి. గడువు తర్వాత అమ్మకం వ్యవహారం పూర్తి చేయబడును. ఆ తర్వాత వచ్చే హక్కులుపూర్తిగా పరిశీలించబడవు.

పరిహర్దులు: ఉత్తరమున: శ్రీ మీర్జామురూర్ అలీబేగ్‌కు చెందిన 17-5 196 చెంబరు ఇల్లు దక్షిణమున: రోడ్డు; తూర్పున (1) ప్రహరీ గోడ (2) శ్రీపాలీ మియాకు చెందిన ఇంటి వెనుక భాగం: పడమరన (1) ఖాళీ స్థలం,(2) శ్రీగులాంహుసేనుద్దీన్‌కు చెందిన 17-5-230 చెంబరు ఇల్లు

[సం] కమిషనర్
ఎస్. సి. హెచ్.

ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు

కార్యక్రమ సూచన

1948 సంవత్సరం ఫార్మసీ చట్టం 19 (ఎ) సెక్షన్ కింద పేర్కొన్న ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికకు సంబంధించిన నిబంధన 3 (2) ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో రిజిస్టరై 1963 సం. నవంబరునాటి ఆంధ్రప్రదేశ్ గెజెటు II వ విభాగం అనుబంధంలో ప్రకటించిన వోటర్ల పట్టికలో పేర్లు నమోదు చేయబడిన్న ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్టులద్వారా వారిలోనుండే 6 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకొనవలసి ఉన్నదని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

1955 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ నిబంధనల నమసరించి "బి" ఫారం—నామినేషన్ పత్రాలు రిజిస్టర్డు వోటరులైన వారి అభ్యర్థనపై 1963 డిసెంబర్ 6వ తేదీవరకు రిటర్నింగు ఆఫీసరు పంపుతారు. ఈ ఫారాలను అందులోగల సూచనల నమసరించి పూరించి 1963 డిసెంబరు 21 వ తేదీ సాయంత్రం 5 గంటల గడువు చాటకుండా రిటర్నింగ్ ఆఫీసరుకు తిరిగి పంపాలి నామినేషన్ పత్రాలు స్క్రూటినీ రిటర్నింగ్ ఆఫీసరు కార్యాలయంలో 1963 డిసెంబర్ 27 వ తేదీనాడు జరుగుతుంది.

తెల్లబడి కాగిత నామినేషన్లను 1963 డిసెంబరు 28నాటి ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రకటించడం జరుగుతుంది. వోటింగు పత్రాలు, తత్సంబంధమైన ఇతర ఫారాలను రిటర్నింగ్ ఆఫీసర్ 1964 జనవరి 31నాటికైనా లేక అంతకు ముందైనా పోస్టుద్వారా పంపుతారు. వోటర్లకు మూచనలు వాటిలోనే ముద్రించి ఉంటాయి. 1964 ఫిబ్రవరి 14

గుంటూరుమీదుగా మెయిల్, ఎక్స్‌ప్రెస్‌రైళ్ల మళ్లింపుసమస్య

విజయవాడ వద్ద కృష్ణానదిపై రెండవ బ్రిడ్జి నిర్మాణం పిదపనే యోచించగలమని కేంద్ర ఉపమంత్రి ప్రకటన

గుంటూరు, నవంబరు 11

మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లన్నీ గుంటూరుమీదుగా మళ్ళించే విషయాన్ని విజయవాడవద్ద కృష్ణానదిపై రెండవ రైల్వేబ్రిడ్జి పూర్తి అయిన పిదపనే ఆలోచించగలమని కేంద్ర రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామి చెప్పిన్నట్టు అన్నారు

శ్రీ రామస్వామి విజయవాడ నుండి నేడు గుంటూరుకు వచ్చారు.

శ్రీ మర్రి సుదర్శనం, శ్రీ చేబ్రోలు హనుమయ్య, తదితర ప్రముఖులు మంత్రిని కలుసుకొని సికింద్రాబాద్ ప్రధాన కార్యాలయానికి ఒక ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు.

బ్రిటన్‌లో డాక్టరు ఫావా శిక్షణ

లండన్, నవంబర్ 11

ఉత్తరప్రదేశ్ నీశాపూర్ లోనిక్షేత్ర వైద్యశాల నిపుణుడు డాక్టర్ జగదీశ్ మిశ్రాఫావా ఆధునిక క్షేత్రవైద్యంలో బ్రిటన్‌లో శిక్షణపొంది భారత దేశానికి తిరిగి వచ్చినారు. కొలంబో ప్రణాళిక సౌకర్యతో బ్రిటన్‌కు వెళ్ళినారు. డాక్టరు ఫావా బ్రిటన్‌కు వెళ్ళడం ఇదిమూడవసారి. మొదటిసారి 1953 లోనూ రెండవసారి 1956లోనూ బ్రిటన్‌కు వెళ్ళి వచ్చినారు.

కంటి గ్రుడ్డు ఎదుట భాగమును (కార్నియా) కంటి నుంచి వేరు చేసేవద్ధతులనూ, రెటినాలను వేరుచేసే పద్ధతులనూ కార్నియాలను నిలవచేసే పద్ధతులనూ డాక్టరు ఫావా పరిశీలించి వచ్చినారు.

సహకార భూమి తనఖా బ్యాంకుల ద్వితీయ మహాసభ

డిసెంబర్ నెలలో జరపడానికి ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 11

రాష్ట్రాల సహకార భూమి తనఖా బ్యాంకుల ద్వితీయ మహాసభ డిసెంబర్ 3 నుండి 5 వరకూ అహమదాబాద్‌లో జరుగుతుంది రిజర్వు బ్యాంకు గవర్నర్ ఈ మహాసభను ప్రారంభిస్తారు.

33 వ..... వారం!
రీగల్‌లో
6 00 9-45
లవకుశ
(సంపూర్ణ రంగుల చిత్రం)
ఛమియా రిలీజ్

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్
చిడివిన కొద్దీ పెరుగుతూంటే
మహాభారతం, చుడదినకొద్దీ తిరిగి
చూడాలనిపించే
మహాత్మురచిత్రం

'నర్తనశాల'
రోజు 5 ఆటలు :
2-30 6-15. 9-30

కంప్యూటర్ కంట్రోల్ పద్ధతి అమర్చిన టి.ఎస్.ఆర్.2విమానాలు

లండన్, నవంబర్ 11

టి ఎస్.ఆర్. 2 విమానములనుంతరించుకొనడంలో ఆధునిక రాడార్ పద్ధతులూ, కంప్యూటర్ పద్ధతులూ గల విమానములు రాయల్ వైమానికదళమునకు అమరుతవి. ఈ విమానములు లభించడంతో వచ్చే 10 - 15 సంవత్సరాలూ ప్రపంచమంతటా రాయల్ వైమానికదళం తన బాధ్యతలను వక్రమంగా నిర్వర్తించగలుగుతుంది.

టి ఎస్ ఆర్ 2 విమానంలో అర్ధరాత్రియాణం చేయవచ్చు - ప్రమాణంలో కాన్ బెర్రా విమానమంత ఉంటుంది. కంప్యూటర్‌లో అమర్చే వివరాలననుసరించి ఈ విమానం దాడులను సాగించుతుంది.

బంగారం కంట్రోలు రద్దుచేయాలి

రాజమండ్రి పౌరసభ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి, నవంబరు 11

ఆంధ్రప్రదేశ్ బంగారు వెండి వర్తకుల వర్తక ఆదేశాను సారంగా నగల వ్యాపారస్తులు ఈ నెల 5వ తేదీన సంపూర్ణ హర్తాల్ జరిపారు.

పట్టణ స్వర్ణవర్తకసంఘ అధ్యక్షమున రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడూ, పట్టణ వాణిజ్య మండలి అధ్యక్షుడూ అయిన పేట్ సంపత్కుమారబాంగ్ అధ్యక్షతను సభ జరిగింది.

కార్యవర్గసభ్యుడు శ్రీ పోతులవీర భద్రరావు, శ్రీ పలుమూరి పోతరాజు శ్రీ కొవ్విడి లింగరాజు, శ్రీ వాక అప్పల స్వామి, శ్రీ దేవత రామమోహనరావు శ్రీయుతులు అవసరాల రామారావు, వెలూరి లక్ష్మీనరసింహ వెంకట్రామయ్య డాక్టర్ మ దువల్లి మల్లి భార్గవరావు శ్రీ జి ఎస్. జాలాజీదాస్ శ్రీయుతులు సేట్ మురళీధరశాంకుమార్, శ్రీ కాకు శవ సత్యానందం యీ సభలో ప్రసంగించారు.

విడిభాగాల కొరతవల్ల చైనావిమానాలలో సగం మూలపడ్డ పరిస్థితి

బెర్లిన్, నవంబరు 11 (నఫెన్)

విడిభాగాల కొరతవల్ల కమ్యూనిస్టు చైనాలోని విమానాలలో సగానికి పైగా మూలబడ్డట్టు తూర్పుయూరప్ నిశ్చయవర్గాలవారు పేర్కొంటున్నారు.

విడిభాగాలు, విమానాలకు అవసరమైన ఇంధనాన్ని సరఫరా చేయడానికి రష్యా నిరాకరించింది

బెర్లిన్ రహదారిపై సైనిక శకటాల అటకాయింపు

కమ్యూనిస్ట్ పత్రికలలో ఊహాగానాలు

లండన్. నవంబర్ 11 (నఫెన్)

బెర్లిన్ రహదారిపై పశ్చిమ దేశాల సైనిక బలాలను రవ్వన్లు అటకాయించడానికి కారణంమేమిటనే విషయాలపై ఊహాగానాలు జరుగుతున్నాయి.

కమ్యూనిస్టు దేశాల వ్యవహారాల నిపుణుడు ఎడ్వర్డ్ క్రాంక్ షా "అబ్జర్వర్"లో బెర్లిన్ సంఘటనలపై వ్యాఖ్యానిస్తూ కృశ్చేవ్ అలా ప్రవర్తించడానికి నాలుగు కారణాలు పేర్కొన్నారు.

ఆర్థికంగా రష్యా ఇబ్బందులను కప్పిపుచ్చుకోవడం చైనా లాంటి మెచ్చు పొందడం పశ్చిమ జర్మనీని బెదరించడం జర్మనీ ప్రభుత్వ పరిస్థితితాము గుర్తించబోమని తెలుపడం కృశ్చేవ్ వైఖరికి కారణాలు కావచ్చాని క్రాంక్ షా వ్యాఖ్యానించారు.

వివిధ కార్యాలయాలకు పారిభాషిక పదకోశాల ప్రతుల సరఫరా

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11

న్యాయ, ప్రభుత్వ, శాసనాలలో వాడే పదాలపై కాళేశ్వరరావు కమిటీ తెలుగులో తయారుచేసిన పారిభాషిక పదకోశం ప్రతులనుశాఖాధిపతులకూ, జిల్లాకలెక్టరులకూ, వివిధ శాఖల ప్రధాన కార్యాలయాలకూ సరఫరాచేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో తెలిపారు

మరికొన్ని ప్రతులను సరఫరా చేసుకోవడానికి ఆర్డర్ ఇచ్చినట్టు కూడా ఆయన తెలిపారు

లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి పూర్వమే అధికార భాషా బిల్లుపై అభిప్రాయం తెలపవలసినదని రాష్ట్రాన్ని కేంద్రం కోరినదా అని శ్రీ తెన్నేటి విశ్వనాథం అడిగిన ప్రశ్నకు "లేదు" అని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు

అత్యవసర పరిస్థితిని పురస్కరించుకొని పది పదాతి దళాలవరకూ ఎన్.సి.సి. ని పెంచినట్టు శ్రీ పి. ఒ. నిత్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి తరపున ఎన్సైజ్ మంత్రి శ్రీ యం. ఆర్ అప్పారావు సమాధానమిచ్చారు.ఎన్.సి.సి పై సంవత్సరానికి రు. 5 లక్షలు వ్యయమవుతున్నట్టు ఆయన తెలియజేశారు

కౌన్సిల్‌లో విమర్శ

(1వ పేజీ తరువాయి)

హించినందుకు రాష్ట్రప్రజలను ప్రభుత్వాన్ని శ్రీ ఆనందం అభినందించారు.

పంచాయతీలు వన్నులనుసక్రమంగా వసూలుచేయడం లేదనీ, ఈసందర్భంలో సంక్షేమం కమిటీ సిఫారులు ఉపయోగపడగలవని శ్రీ ఆనందం సూచించారు.

అత్యవసర పరిస్థితి కొనసాగకతప్పదు

గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని శ్రీఅబూయూసుఫ్ బలపరుస్తూ అత్యవసర పరిస్థితిని కొనసాగిస్తూ రక్షణకృషిని నిరాటంకంగా కొనసాగించాలని కోరారు. యువకులకు సైనిక శిక్షణ గరపాలనికూడా ఆయన సూచించారు.

శ్రీయూసుఫ్ మొదట తెలుగులోను ఆతర్వాత ఉర్దూలో మాట్లాడారు స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడినందుకు అతనిని ఆనేకమంది సభ్యులుఅభినందించారు

మద్యనిషేధం తొలగించాలని అభ్యర్థన

భూదీబోర్డు, విద్యుచ్ఛక్తి బోర్డువంటి సంస్థల మూలంగా ప్రభుత్వం ఒకపాడు చింతించవలసి వస్తుందనీ, ఈ సంస్థలు తమ అనుకూలురుకు మాత్రమే నదుపాయాలు కల్పిస్తున్నదనీ శ్రీ డి యస్. రామారావు అన్నారు

మద్యనిషేధాన్ని రద్దు చేయాలని కోరుతూ, యస్. జి. పోల కోర్కెలగురించి గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించనందుకు విచారం ప్రకటించారు.

రాజమండ్రి పేపరు మిల్లుల ప్రయివేటు రంగానికి అప్పగించాలన్న ప్రతిపాదనను శ్రీ రామారావు వ్యతిరేకించారు

సభ రేపు సాయంత్రం 4 గంటల వరకు వాయిదా పడింది.

దేవాలయ కమిటీలలో కమ్యూనిస్టులకు స్థానం ఇచ్చే ప్రసక్తిలేదు.

అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 11 ఎ ఎన్.ఎస్. "కమ్యూనిస్టులు నాస్తికులు గనుక వారికి దేవాలయ కమిటీలలో నిర్వహణ మిచ్చే ప్రశ్నేరాదు"ని నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో దేవాదాయ శాఖమంత్రిణి శ్రీమతి టి ఎన్. సదాలక్ష్మి శ్రీ ఎన్. మోహనరావు ప్రశ్నకు సమాధాన మిస్తూ అన్నారు.

దీనిపై కమ్యూనిస్టు సభ్యులు ఆక్షేపణలు తెలిపారు. ఇది దేవునిలో విశ్వాసానికి సంబంధించిన విషయం కాదని దేవాలయాల నిధుల దుర్వినియోగం జరుగుతున్నదని ఒక సభ్యుడు అన్నారు. అందుచేత ప్రతిపక్ష సభ్యులను కమిటీలలో నియమించాలని కోరారు దీనిపై మంత్రి కమిటీలలో ప్రతిపక్ష సభ్యులు ఉన్నంత మాత్రాన నిర్వహణ లోపాలు తొలగిపోతాయని ధ్వని వచ్చేటట్టుగా సభ్యులు చేస్తున్న వాదం అత్యాశకు పోవడమే కాగలదని అన్నారు.

చైనాప్రధాని అరబ్ రిపబ్లిక్ పర్యటన వివరం తమకు తెలియదట

కైరో పత్రిక వార్తపై పెకింగ్ విదేశాంగశాఖ వ్యాఖ్య

పెకింగ్, నవంబర్ 11

చైనా ప్రధాని చౌఎన్-లై వచ్చే నెలలో అరబ్ రిపబ్లిక్ సందర్శించనున్నాడనే కైరో పత్రిక వార్తపై వ్యాఖ్యానిస్తూ ఈ విషయం తమకేమీ తెలియదని చైనా విదేశాంగ శాఖ అధికారులు నేడు ఇక్కడ అన్నారు.

మున్సిపాల్టీల అధ్యక్షులు, ఆరోగ్య శాఖాధికారులు, ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ల సంయుక్త మహాసభలో ఈ నెల 10వతేదీన ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం చేసినప్పటి దృశ్యం

గవర్నర్ ప్రసంగంపై చర్చ

(1వ పేజీ తరువాయి)

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తిసాధనకు ఇది తోడ్పడగలదని అన్నారు.

రాష్ట్రంలో బహుముఖాభివృద్ధి

రాష్ట్రంలో అన్ని రంగాలలోనూ, ముఖ్యంగా అధికారవికేంద్రీకరణ, విద్య, సహకార రంగాలలో అభివృద్ధి సాధించినట్టు సభ్యుడు పేర్కొంటూ, పరిపాలనలో కొన్ని లోటుపాట్లు లేకపోలేదని అన్నారు. మైనర్ ఇరిగేషన్ పనులకు ప్రభుత్వం పిడుగన్నర కోట్లు మంజూరు చేసినప్పటికీ చెరువుల మరమ్మతు విషయములో ఎక్కువ అభివృద్ధిలేదని అసంతృప్తి వెలిబుచ్చారు.

విద్యుచ్ఛక్తి పథకాలకు ప్రాధాన్యత అవసరం

విద్యుచ్ఛక్తి పథకాలకు అత్యధిక ప్రాధాన్యం చూపాలనికోరుతూ, మెట్ట ప్రాంతాలలో వ్యవసాయ కార్యకలాపాలకు విద్యుచ్ఛక్తి వినియోగించాలనీ, ఈ పథకాలకు కేంద్రం ఇతోధిక సహాయం అందచేయాలనీ సభ్యుడుకోరారు ఇప్పుడు యోచనలో ఉన్న విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పాటు వల్ల రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి అభివృద్ధి చెందగలదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

పంచాయతీరాజ్

పంచాయతీరాజ్ విధానం విప్లవాత్మకమైన మార్పు అయినప్పటికీ, దీని అమలులో కొన్నిలోపాలు ఉన్నవనీ, ఈ పథకం లక్ష్యాన్ని సాధించడానికి లోపాలను తొలగించడం అత్యావశ్యకమని అన్నారు. ప్రణాళికాపథకాల విషయంలో అంచనాలువేసి నిర్వహించడానికి రాష్ట్ర స్థాయిలో సంఘాలు ఏర్పాటు చేయాలని శ్రీ లక్ష్మణదాసు సూచించారు.

ప్రజలందరికి జీవనోపాధి కల్పించడానికి అక్కడక్కడ కొన్ని పరిశ్రమలను స్థాపించి ప్రయోజనంలేదని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడమే ఇందుకు ఏకైక పరిష్కార మార్గమని సభ్యుడు చెప్పారు.

ప్రభుత్వరంగంలో పరిశ్రమల నిర్వహణ

సోషలిజం గురించి ఎంత ప్రసంగించినప్పటికీ పరిశ్రమలను ప్రభుత్వరంగంలో నిర్వహించడం ఇప్పటికీసాధ్యంగాలేదన్న విషయం యథార్థమని శ్రీ లక్ష్మణదాసు అన్నారు

రాష్ట్రంలోస్థాపించే పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు

రాష్ట్రంలోనెలకొల్పే పరిశ్రమలలో సాధ్యమైనంతవరకు ఈ రాష్ట్రంవారినే ఉద్యోగాలలో నియమించాలనీ, అప్పుడే రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుందని సభ్యుడు పొక్కిచెప్పారు.

రైతుల సమస్యలను ప్రస్తావించి, పన్నుల తగ్గింపు లేదా కమిషన్ మంజూరు ప్రధానంకాదనీ, రైతుకు ప్రోత్సాహం కలిగించేవిధంగా తగినసౌకర్యాలు కల్పించడమే ముఖ్యమని ఆయన అన్నారు

మనదేశంపై దురాక్రమణ జరిపిన చైనావట్ల కమ్యూనిస్టులు అభిమానం ప్రదర్శిస్తున్నారని శ్రీ లక్ష్మణదాసు విమర్శించారు.

ప్రజాచైతన్యం క్షీణించినందురు విచారం

చైనా దురాక్రమణ తొలిరోజుల్లో ప్రజానీకంలో పెల్లుబికిన చైతన్యం క్షీణించినందుకు శ్రీ ఎ. వాసుదేవరావు (కాంగ్రెస్) విచారం ప్రకటిస్తూ, దేశభద్రతకు ఇప్పటికీ ఏర్పడిఉన్న ముప్పును గురించి ప్రజలకు తెలియపరచడానికి ప్రచార సాధనాలను ప్రభుత్వం అభివృద్ధి పరచాలని సూచించారు.

శ్రీ వాసుదేవరావు పంచాయతీ రాజ్యంగురించి సుదీర్ఘంగా ప్రసంగించారు పంచాయతీసమితులనిర్వహణలో ఉన్న పాఠశాలలలో ప్రజలకు విశ్వాసం క్షీణిస్తున్నదనీ, ఆము పాఠశాలలో ఎంత కాలం ఉండగలమనేవిషయమైఉపాధ్యాయులకు నమ్మకం లేదని సభ్యుడు పేర్కొన్నారు

విద్యాయోగ్యతలకు సంబంధించి లాంగసర్టిఫికెట్లు తెచ్చినట్టు చెబుతున్న పలువురు అభ్యర్థులను నల్లగొండజిల్లా పరిషత్తులో ఉద్యోగాలలో నియమించినట్టు శ్రీవాసుదేవరావు అన్నారు. దొంగ సర్టిఫికెట్లు సరఫరా చేయడంలో సిద్ధహస్తులైన వారితో ఒక ముఠా నగరంలో పనిచేస్తున్నదనీ, ఈ విషయమై కలెక్టరు దర్యాప్తు జరుపుతున్నారని సభ్యుడు చెప్పారు ఇట్టి సర్టిఫికేట్లు సంపాదించిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇప్పించడంలో పలుకుబడి కలిగిన పెద్దలు కొందరు తోడ్పడటంచాలా ముఖ్యమైన విషయమని శ్రీ వాసుదేవరావు చెప్పారు.

రాజమండ్రి పేపరు మిల్లు

ఆంధ్రా పేపరు మిల్లును ప్రైవేటు యజమానులకు అప్పగించడానికి ఎంత బలమైన కారణాలు ఉన్నప్పటికీ, ఈ చర్యవల్ల, సోషలిజంలో ప్రభుత్వం చిత్తశుద్ధిగురించి ప్రజలలో అనుమానాలకు ఆస్కారం ఏర్పడగలదనే విషయాన్ని విస్మరించరాదని శ్రీ వాసుదేవరావు పొక్కి చెప్పారు. పేపరు మిల్లులో దినసరి 51 శాతం వాటాలు అయినా ప్రభుత్వం చేతిలో ఉండాలని ఆయన కోరారు.

బావుల సబ్సిడీలు

బావుల తవ్వకానికి మరింత ధారాళంగా సబ్సిడీలు మంజూరు చేయాలని కోరుతూ, రైతు అవసరాలను తీర్చకుండా అధికోత్పత్తి సాధించాలని ఉద్బోధించడం నిరుపయోగం కాగలదని అన్నారు.

అదనపు శిస్తు చట్టాన్ని రద్దు చేయాలి

ప్రతిపక్ష నాయకుడు శ్రీసుందరయ్య మాట్లాడుతూ, అదనపు శిస్తుచట్టాన్ని రద్దు పరచడానికీ, బంజర్ల పంపిణీకీ, జీవన వ్యయ సూచికకు అనుగుణంగా యస్. జి. పోల కరువుభత్యం హెచ్చింపునకు తక్షణ చర్యలు గైకొనాలని కోరారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు శిస్తు చట్టాన్ని అత్యవసర పరిస్థితిదృష్ట్యా రద్దు పరచాయని పేర్కొంటూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ మార్గాన్ని అనుసరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, గత మూడేళ్ళలో భూమిశిస్తును రెట్టింపు పెంచిందని అన్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికాకాలంలో అనగా 1960-61వ సంవత్సరంలో భూమిశిస్తు ద్వారా ప్రభుత్వానికి 9కోట్ల 30 లక్షల రూపాయలు ఆదాయం అభించేదని, 1962 63వ సంవత్సరం సవరించిన అంచనాలలో ఈ పద్దు క్రింద 17 కోట్ల ఆదాయం చూపిస్తారనీ, వర్తమాన సంవత్సరంలో 20 కోట్ల ఆదాయం చూపెట్టారని శ్రీ సుందరయ్య వివరించారు. అదనపు శిస్తు చట్టం క్రింద సాలీనా ఐదుకోట్లు మాత్రమే అదనపు ఆదాయం లభించగలదని ప్రభుత్వం చేసిన ప్రకటనలను ఆయన ఖండించారు.

బక్కరైతుల సంక్షేమం దృష్ట్యా, ఈ చట్టాన్ని ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలని శ్రీ సుందరయ్య కోరారు.

వ్యవసాయ కార్మికులకు నిర్ణయించిన కనీస వేతనాలను హెచ్చించాలని కూడా ఆయన కోరారు.

బంజర్ల పంపిణీపై ఆంక్షలను ఉపసంహరించాలి

బంజరు భూముల పంపిణీ విషయంలో విధించిన ఆంక్షలను ప్రభుత్వ రక్షణం ఉపసంహరించి, ఆ భూములను దీర్ఘకాలంగా సాగుచేస్తున్నవారికి పట్టాలు మంజూరు చేయాలని ప్రతిపక్ష నాయకుడు కోరారు సైనికులకోసం 5 లక్షల ఎకరాలను ప్రత్యేకించినప్పటికీ, తక్కిన భూమిని సత్వరంగా సంపదీ చేయాలని ఆయన చెప్పారు.

మెడ్యూల్డు తరగతుల ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ సక్రమంగా వ్యవహరించడములేదని ఆయన విమర్శించారు.

పంచాయతీరాజ్ సంస్థలు పలుకుబడి దారుల చేతులలో కీలు బొమ్మలుగా మారినవని పేర్కొంటూ, సాంఘిక సంక్షేమ కార్యకలాపాలను జిల్లా పరిషత్తులనుండి ప్రభుత్వం స్వీకరించాలని శ్రీ సుందరయ్య చెప్పారు.

ఐ. యల్. టి. డి. సిబ్బంది రిక్రూటింగుమెంటు

గుంటూరు జిల్లా ఐ. యల్. టి. డి. కంపెనీలో సిబ్బంది రిక్రూటింగుమెంటు జరగకుండా నివారించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు గైకొనాలని కోరారు.

ఈ కంపెనీని స్వాధీనపరచుకోవలసినదిగా కేంద్రప్రభుత్వంపై వత్తిడి తీసుకరావాలని ఆయన సూచించారు.

రాజమండ్రి పేపరుమిల్లును ప్రైవేటు యజమానులనువిక్రయించే ప్రతిపాదనను తమ పార్టీ బలపరచదనీ లేదా వ్యతిరేకించదని శ్రీ సుందరయ్య చెప్పారు. సోషలిజం, ప్రభుత్వరంగంలో పరిశ్రమలనిర్వహణలో తమకు విశ్వాసం కలదని ప్రభుత్వము చేసిన ప్రకటనలకు ప్రభుత్వ విధానం ఎంతవరకు అనుగుణంగా ఉన్నదన్న దేముఖ్యమని ఆయనఅన్నారు. ఈ మిల్లును ప్రభుత్వమే నిర్వహిస్తూ దాని అభివృద్ధికి అవసరమైన 6 కోట్లు ఖర్చుచేయడమా లేక ఆస్మొత్తాన్ని ఇతర పరిశ్రమలపై వినియోగించడమా అన్నది ప్రభుత్వం నిర్ణయించవలసిన విషయమని చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకుగాను కేంద్రప్రభుత్వాన్నివత్తిడి చేయడంలో ప్రభుత్వం ప్రతిపక్షాలతో చేతులుకలపవలసినదిగా శ్రీ సుందరయ్య విజ్ఞప్తి చేసారు.

పేపరు మిల్లు విషయంలో స్వతంత్రపార్టీ హర్షం

స్వతంత్రపార్టీ సిద్ధాంతాలను ప్రభుత్వం గ్రహించి రాజమండ్రి పేపరు మిల్లును ప్రైవేటు యజమానులకు విక్రయించాలని ప్రతిపాదించినందుకు శ్రీ సి. డి. నాయుడు (స్వ.పా) ప్రభుత్వాన్ని అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలను అభివృద్ధి పరచాలనీ, వ్యవసాయ పనులకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని ఆయన కోరారు.

శ్రీ పి. బాలిరెడ్డి (యు. డి. యఫ్.) మాట్లాడుతున్న సమయంలో సభ రేపటికి వాయిదా పడింది.

ప్రజాపరిషత్ ప్రదర్శనలు

(1వ పేజీ తరువాయి)

కోవడం శోచనీయమని ఆయనఅన్నారు.

పట్టణంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పరిషత్తు విజ్ఞప్తిపై నేడిక్కడ హర్తాల్ జరిగింది.

రాజ్యాంగంలోని 370వ సూత్రాన్ని రద్దుచేసి రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన నెలకొల్పాలని కోరుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పరిషత్తు ఏర్పాటు చేసిన ప్రదర్శనను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు బాష్పవాయుప్రయోగం జరిపారు.

ప్రదర్శకులు కాశ్మీర్ పరిధాని శ్రీ షమ్సుద్దీన్‌కు వ్యతిరేకంగా నల్లబెండాలు ప్రదర్శనం జరిపారు. ఆయన ఆ ఫీసుకు చేరుకోవడానికి రెండు గంటలు ఆలస్యమైంది.

శ్రీ షమ్సుద్దీన్ తదితర మంత్రుల కార్లపై ప్రదర్శకులు రాళ్ళురువ్వారు.

స్వర్ణకారుల పునరావాస సమస్యపై అసెంబ్లీ చర్చకు స్పీకర్ అనుమతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11

బంగారం కంట్రోలు ఉత్తర్వు వల్ల జీవనోపాధి కోల్పోయి నిరుద్యోగులైన స్వర్ణకారుల పునరావాస సమస్యపై సాధారణ చర్చకు కొంత కాలాన్ని కేటాయించగలవని రాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్ శ్రీ బి వి సుబ్బారెడ్డి నేడు ప్రకటించారు.

రాష్ట్రంలో స్వర్ణకారుల పునరావాస కార్యక్రమం గురించిన ప్రశ్నకు పరిశ్రమల మంత్రి సమాధానం చెబుతున్న సందర్భంలో స్పీకర్ పై విధంగా ప్రకటించారు.

పెక్కుమంది సభ్యులు ఈప్రశ్న అడిగారని అందుచేత ఈ సమస్యపై సభ చర్చించడం వాంఛనీయమని స్పీకర్ శ్రీసుబ్బారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో స్వర్ణకారుల పునరావాస కార్యక్రమానికి 37 లక్షల రూపాయల వ్యయంతో కూడిన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి నివేదించిందని పరిశ్రమల మంత్రి డాక్టర్ యమ్. యస్. లక్ష్మీనరసయ్య వివరించారు. కేంద్రం 15 లక్షల రూపాయలు కేటాయించిందనీ, జిల్లాకు 10వంతునకుటు మిషన్లు సరఫరా చేయాలనీ, వ్యక్తిగత హామీపై స్వర్ణకారులకు మరికొన్ని వృత్తులో వ్యాపారమో చూచుకొనేందుకై రెండువేల రూపాయల మేరకు రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని శ్రీ లక్ష్మీనరసయ్య అన్నారు.

స్వర్ణకారుల పునరావాస కమిటీ సిఫారుసులను పురస్కరించుకొనే ఈ చర్యలను గైకొనడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

వయసు పరిమితి, రిజర్వేషన్ల విషయంలో వెనుకబడిన తరగతులకు లభించే ప్రత్యేక సదుపాయాలను స్వర్ణకారులకు కూడా కల్పించాలని ప్రభుత్వోద్యోగాలలో ఖాళీలను భర్తీచేయడంలో స్వర్ణకారులకు ప్రాధాన్యం ఇవ్వాలనీ కూడా ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసినదని మంత్రి అన్నారు.

ముంచి రుచిని మనవారికి
ఎల్లప్పుడు వాడండి
లంసా
చాకొలెట్ టీ
లాసా
స్పెషల్ టీ
నీలగిరి టీ ఎంపోరియం
మొఘలాజాహి మార్కెట్
హైదరాబాదు


ఈనర్కస్‌లోని అనమానమైన ఫీట్లను గురించేజంటనగరాల ప్రజలు చెప్పుకుంటున్నారు..
రోజు రెండు ప్రదర్శనలు : 6-30, 9-30
రేపటినుంచి రోజు 3 ప్రదర్శనలు: 3-00, 6.30, 9-30
రేపు మహిళలకు మ॥ 3-00 గంటలకు
ప్రత్యేక ప్రదర్శన: [స్త్రీలకు, పిల్లలకు]


కమలా సర్కస్
ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో, హైదరాబాద్
రేట్లు: బాక్స్ సీటు రు 5/-, స్పెషల్: రు. 3.50, మొదటి తరగతి రు. 2-80, రెండవ తరగతి రు. 1-50, గ్యాలరీ రు. 0-84, గ్యాలరీకి తప్పించి మిగిలిన తరగతులకు పగలు 9 మొదలు 12 గంటల వరకు అడ్వాన్స్ బుకింగు గలదు
నవంబరు 14 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు పిల్లలకు కన్సెషన్ రేట్లపై ప్రత్యేక ప్రదర్శన గలదు.

ఇద్దరు వ్యక్తులకు మోపెడ్స్
ప్రకటన
వికీ సూపర్ లక్సస్
మెసర్స్ : సూపర్ స్పీడ్ డిస్ట్రిబ్యూటర్స్ (ప్ర) లి., న్యూఢిల్లీ
వారిచే, జీరాడ్ యూనియన్ ఎజి. నూరెన్‌బర్గ్, పశ్చిమజర్మనీవారి సాంకేతిక సహకారంతో భారతదేశంలో
(సుప్రసిద్ధ డి. కె. డబ్ల్యు. విక్టోరియా-ఎక్స్‌ప్రెస్ మోపెడ్స్ ఉత్పత్తిదార్లు)
తయారుచేయబడుతున్న
"వికీ మోపెడ్స్"లకు
మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు
మెసర్స్: కృష్ణా ట్రేడింగ్ కంపెనీ
బషీర్‌బాగ్, లిబర్టీటాకీస్, హైదరాబాద్
వారిని తమ ఏజంట్లుగా
నియమించారని సంతోషపూర్వకంగా ప్రకటిస్తున్నారు.
ఇతర వివరాలకు :
ఫెయిర్‌డీల్ ఏజన్సీస్, బషీర్‌బాగ్, హైదరాబాద్
చిరునామాతో సంప్రదించండి

దీపావళి శుభాకాంక్షలు
(చిక్కాన్ ఉన్ని తివాసీలుతప్ప)
వస్త్రాలు శిల్పకళా వస్తువులపై
10 శాతం
ప్రత్యేక తగ్గింపు
1963 సం. నవంబరు 13 వరకు లభించగలదు.
హైదరాబాద్; ఆబిడ్ రోడ్‌లోని
ప్రభుత్వ యు. పి. హాండ్‌క్రాఫ్ట్స్ షోరూమ్‌కు
దయచేయండి

Printed by K. R. Pattabhiram, B.A. at the Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad for the Proprietor Deccan Chronicle Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.